# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 28, ఆగస్టు 2023 | 16 పేజీలు


## తెలంగాణలో సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



2వ పేజీలో...

# సాంకేతిక చిక్కుల్లో అన్నదాతలు




- జమకు నోచుకోకుండానే తిరిగి వెళ్తున్న కోట్లాది రూపాయలు
- ఆందోళనకు గురవుతున్న అన్నదాతలు
- అందని ద్రాక్షల మారుతున్న రుణమాఫీ నిధులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** సాంకేతిక చిక్కుల్లో చిక్కిన రైతులు రుణమాఫీ నిధుల సాయం పొందకుండా కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో రుణమాఫీ నిధులను పంట రుణాలు పొందిన రైతుల సేవింగ్ ఖాతాల్లో జమ చేస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. ప్రస్తుతం రుణమాఫీ నిధులను పంట రుణాలు పొందిన రైతులు అప్పు ఖాతాల్లో నేరుగా జమ చేసేలా నిబంధనలు ఉండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. గతంలో పంట రుణాలు పొంది ప్రభుత్వం నిర్ధేశించిన రుణమాఫీ జాబితాలో పేర్లు ఉండి తమ కుటుంబాల నిమిత్తం పంట రుణాలు చెల్లించిన రైతుల ఖాతాలో తిరిగి రుణమాఫీ నిధులు జమ చేయడం జరుగుతుందని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

2వ పేజీలో...

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ

## ఓటరు జాబితాలో నమోదు చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2 లో..

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 27, ప్రభాతవార్త:** జిల్లాలో 18 సంవత్సరాలు నిండి అర్హులైన ప్రతీ ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండ పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఆదివారం రెండవ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో బాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని తారకరామనగర్‌లో గల 144,145 గాంధీనగర్‌లోని బాలరక్ష భవన్‌లో గల 121,133 పోలింగ్ కేంద్రాలలో చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. మీ పోలింగ్ కేంద్రం పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు..జాబితా నుంచి ఎంతమందిని తొలగించారు? ఒకవేళ తొలగిస్తే ఏ కారణంతో తొలగించారు అనే విషయాలను కలెక్టర్ బూత్ లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం సీతారాంపూర్‌లో నూతనంగా నిర్మించిన కరీంనగర్ జిల్లా సెంట్రింగ్ ఓనర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌ను మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు.

2 లో..

### స్పెషల్ సమరై రివిజన్ క్యాంపులను

## సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్పెషల్ సమరై రివిజన్ క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష బిఎల్వోలను ఆదేశించారు. ఆదివారం జగిత్యాల అర్బన్ విద్యాసాగర్ జూనియర్ కాలేజి,పురానిపేట ప్రైమరీ స్కూల్ పోలింగ్ బూత్‌లలో స్పెషల్ సమరై రిజిజన్ క్యాంపులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.

# సాంకేతిక చిక్కుల్లో చిక్కిన అన్నదాతలు

మొదటి పేజి తురువాయి..

ఆచరణలో మాత్రం బ్యాంకుల్లో పంట రుణాలు పొంది ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో పేర్ల ఉండి కుటుంబ అవసరాల నిమిత్తం సదరు పంటలు రుణాలను తిరిగి బ్యాంకులో చెల్లించి పటదారు పాసు పుస్తకాలను తీసుకున్నారు. ఇలా పంట రుణాలు చెల్లించిన ఏ ఒక్క రైతుకు రుణమాఫీ నిధులు తిరిగి చెల్లించిన దాఖలాలు లేవు. గడిచిన ఐదేళ్ళలో రుణమాఫీ జాబితాలో పేర్లు ఉన్న అనేక మంది రైతులు క్రాఫ్ట్ లోన్‌లను రెన్యువల్ చేసుకున్నారు. ఇలా తరుచూ అప్పు ఖాతాలు మారినందున అనేక మంది రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు జమకు నోచుకోకుండానే ట్రెజరీకి కోట్లాది రూపాయలు తిరిగి వెళ్తున్న సంఘటనలు కోకొల్లాలుగా ఉన్నారు. వాస్తవంగా 2018 డిశంబర్ 11 లోపు ఒక లక్ష రూపాయల పంట రుణాలు పొందిన రైతుల అప్పు ఖాతా వివరాలు ప్రభుత్వానికి నివేదికల రూపంలో బ్యాంకర్లు పంపించారు. ఇలా ప్రభుత్వానికి నివేదికలు పంపించే సందర్భంలో ఒక అప్పు కాతాలు ప్రస్తుతం బ్యాంకులో రైతులు కొనసాగిస్తున్న అప్పు ఖాతాలో మరోలా ఉండడంతో అనేక గందరగోళ పరిస్థితులకు దారి తీస్తున్నాయి. అప్పుల ఖాతాలు మారడం, పంట రుణాలు పొందిన సందర్భంలో ఉన్న ఖాతాలు క్లోజ్ కావడం, పైగా అప్పు పొందిన ఖాతాలు జమకు నోచుకోకుండా కోట్లాది రూపాయల తిరిగి ట్రెజరీకి వెళుతుండడంతో ప్రభుత్వం నుండి సాయం పొందుదాం అనుకున్న కర్షకులకు తీవ్ర నిరాశే ఎదురవుతుంది. దశల వారీగా రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు చట్టసభల్లో ప్రకటించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా నాలుగు విడతల్లో రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కరోనా వైరస్ నేపథ్యంలో నిధులు లేమీ ఏర్పడడంతో రుణమాఫీ నిధులకు కొంత జాప్యం ఏర్పడిన మాట వాస్తవమేనని ప్రభుత్వ వర్గాలు స్పష్టంగా పేర్కొంటున్నారు. మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏకకాలంలో రూ.1లక్ష లోపు పంట రుణాలు పొందిన రైతుల జాబిఆల మేరకు ఆగష్టు 3న రుణమాఫీ నిధులను విడుదల చేసింది. 2018 డిసెంబర్ 11 లోపు పంట రుణాలు పొందిన రైతులు తిరిగి చెల్లించకపోవడంతో ప్రభుత్వం ప్రతి సీజన్‌లో పెట్టుబడి సాయం కోసం విడుదల చేసే రైతు బంధు నిధులను సైతం రైతులు తిరిగి పొందకుండా సదరు బ్యాంకర్లు ఖాతాలను ఫ్రీజింగ్‌లో పెట్టి పంట రుణాలను దారి మళ్లించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇలా రైతులు పొందిన పంట రుణాలకు సరిపోయే నగదు వరకు ఖాతాలను ఫ్రీజ్ చేసిన బ్యాంకులు కనీసం రైతులకు సమాచారం ఇచ్చిన దాఖలాలు సైతం లేవు. కాగా వ్యవసాయ రైతాంగానికి చేయూతనివ్వాలనే బృహత్కర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ఖజానాలో నిధులు లేమీ కొట్టుమిట్టాడుతున్న ఇచ్చిన మాట నిలబెట్టుకుని వ్యవసాయ రైతాంగానికి చేయూతనివ్వాలనే ఆకాంక్షతో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు తక్షణమే రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు నిధులను బ్యాంకర్ల వారీగా విడుదల చేసింది. ఇదిలా ఉంటే డిసెంబర్ 11,2018 లోపు రూ.1లక్ష పంట రుణాలు పొంది తిరిగి చెల్లించని రైతుల ఖాతాల్లో లక్ష రూపాయల రుణమాఫీ నిధులను జమ చేస్తున్నట్లు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. మూతబడిన ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.1లక్షలోపు రుణమాఫీ డబ్బులు జమైె సాంకేతికపర చిక్కులతో నేరుగా రైతులకు చేరట్లేదు. కొందరికి మూతబడిన ఖాతాల్లో డబ్బులు జమైె నిధులు తిరిగి వెళ్ళిపోతుండగా ఇంకొందరికి డబ్బులొచ్చినట్లు సందేశాలొచ్చినా ఖాతాల్లో జమకావట్లేదు. కొందరికి ఒకటి కంటే .. ఎక్కువ ఖాతాల్లో బకాయిలున్నాయని, మరికొందరివి ఫ్రీజ్ అయ్యాయని, ఇలా బ్యాంకర్లు అనేక కారణాలు చెబుతున్నారు. కొన్ని బ్యాంకులు మాఫీ డబ్బులు పాతబకాయిల కింద జమ చేసుకుని మిగిలిన డబ్బులే చేతికిస్తున్నారు. 2018 నాటికి రూ.1లక్ష లోపు పంట రుణం ఉన్న కొందరికి మాఫీ అమలు కాలేదు. సరైన అవగాహన, సమాచారం లేక అన్నదాతలు గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో మాదిరిగానే రుణమాఫీ నిధులను పంట రునాలు పొందిన రైతుల సేవింగ్ ఖాతాలో జమ చేసి తరహాలోనే జమ చేసి అన్నదాతలను అక్కున చేర్చుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# తెలంగాణలో సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

మొదటి పేజి తురువాయి..

**- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3 గంటల కరెంటుకు ఒప్పుకున్నట్టే**

**- 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ**

**- దివ్యాంగులకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ**

**- 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం**

**- శ్రీరాములపల్లిలో రూ.2.30 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులను**

**- ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3 గంటల కరెంటుకు ఒప్పుకున్నట్టేనని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో రూ.2.30 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుబంధు ద్వారా ఒక గ్రామానికి ఒక కోటి రూపాయలు అందిస్తున్నామని, మహిళల సంక్షేమం కోసం లక్ష మంది ఒంటరి మహిళలను గుర్తించి ఫించన్లు అందిస్తున్నామని, బిడి కార్మికులను గుర్తించి ఫించన్లు ఇస్తున్నామని,మన రాష్ట్రంలో 7 లక్షల మంది బిడి కార్మికులకు ఫించన్లు,కాన్పులకు ఖర్చు లేకుండా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వాసుపత్రుల్లో జరుగుతుందని, నూటికి 70 శాతం ఆపరేషన్లు చేసి కాన్పులు జరిగేవి, ఇప్పుడు కెసిఆర్ కిట్, అమ్మ ఒడి పథకాల ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందని, ఆడబిడ్డ పుడితే 13 వేలు, మగ పిల్లాడు పుడితే 12 వేలు ఇస్తున్న మనసున్న మహారాజు సిఎం కెసిఆర్ అని కొనియాడారు. దేశంలో వృద్దులకు 3 వేల ఫించను, దివ్యాగులకు 4 వేలు ఫించన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి మన కెసిఆర్ అని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి 24 గంటల కరెంటు అవసరం లేదని,3 గంటల కరెంటు చాలని అంటున్నారని,కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3 గంటల కరెంటుకు ఒప్పుకున్నట్లేనని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీకి గుణపాఠం చెప్పాలని అన్నారు.రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేసుకుంటున్నామని కాళేశ్వరం వంటి బారీ ఎత్తిపోతల పథకం నిర్మించామని తెలిపారు.50 సంవత్స రాల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధి పార్టీ కాదని పైరవీల పార్టీ అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గోస్కుల జలేందర్,ఎంపిపి నక్క శంకరయ్య,గ్రామ సర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి,గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్,డా.రాజసుమన్‌రావు,చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లెం రమేష్,మాజీ ఎఎంసి చైర్మన్ మస్కు లింగారెడ్డి,మాజీ ఎఎంసి వైస్‌చైర్మన్ బోయపోతు గంగాధార్,పట్టణ అధ్యక్షులు పడాల జలేందర్,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్,యూత్ కన్వినర్ కిష్టంపేట రామంచందర్,ఉపసర్పంచ్ ఏలేటి ఆశిరెడ్డి,రైతు సమన్వయ అధ్యక్షులు నిమ్మల జలపతిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలి

మొదటి పేజి తురువాయి..

ఓటరు జాబితాను ఒకటికి రెండు సార్లు పరిశీలించి పొరపాటున ఎవరినైనా తొలగించి ఉంటే వారిని వెంటనే తిరిగి నమోదు చేసేలా చూడలన్నారు. ఏవైనా తొలగించాల్సి వస్తే నిబంధనలను అనుసరించి నోటీస్ జారీ చేయడం ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ప్రతి వెయ్యి మంది ఓటర్లలో సగటున 50 మంది కొత్త ఓటర్లు ఉండేలా చూసుకోవాలని పోలింగ్ బూత్ పరిధిలో 18 ఏండ్లు నిండిన వారి జాబితాను తీసుకుని వారందరు నమోదయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్స రాలు నిండబోయే వారందరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం తిరిగి సెప్టెంబర్ 2,3 తేదిల్లో అన్ని పోలింగ్ కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ ఆనంద్ కుమార్, తహసీల్దార్ షరిప్ మోహినోద్దీన్, నాయబ్ తహసీల్దార్ మనోజన్, ఆర్ఐలు సంతోష్, శ్రీనివాస్ తదితరులున్నారు.



### కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ

# నిరసన కార్యక్రమాల్లో పాల్గొనండి

**- సెప్టెంబర్ 1 నుండి 7 వరకు నిరసన కార్యక్రమాలు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**కరీంనగర్ టౌన్‌ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలభారత పిలుపుమేరకు జిల్లాలో సెప్టెంబర్ 1 నుండి 7 వరకు నిరసన కార్యక్రమాలు ఉంటాయని, నిరసనల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎదురుసూస్తున్నారని, ఉపాధి పథకాన్ని నిధుల కేటాయింపుల కుదించడంలతో కూలీల బతుకుల ఆగమవుతున్నాయని అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో సెప్టెంబర్ 3,4,5 తేదీల్లో మండల తహసిల్దార్ కార్యాలయాల ముందు అట్లాగే సెప్టెంబర్ 7న జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా కార్యక్రమం ఉంటుందని, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు.

# బీసీల సింహగర్జన విజయవంతం చేయండి

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించే బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన బీసీ సింహగర్జన సభ సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కులానికి సీట్ బీసీలకే ఓటు మేమెంతో మాకంత ఓటు మనదే సీట్ మనదే అనే నినాదంతో అన్ని బీసీ కుల సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్, గాజే రమేష్, వరాల జ్యోతి, మాచర్ల అంజయ్య గౌడ్, నారేఓజు రాకేష్ చారి, శ్రీనివాస్ యాదవ్, బ్రహ్మచారి, మురళి, కిరణ్, రామూర్తి గౌడ్, మాదాసు సంజీవ్, అరుణ, సంతోషిని, వరలక్ష్మి, ప్రశాంత్, తిరుపతి, వెంకన్న, రమేష్, వాసు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మొదటి పేజి తురువాయి..

బిల్డింగ్ ప్రారంభించడానికి విచ్చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ని సెంట్రింగ్ అసోసియేషన్ భారీ గజమాలతో సత్కరించింది. రానున్న ఎన్నికలోట్ల మంత్రి గంగులకు అండగా నిలుస్తామని సెంట్రింగ్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, కార్మికులు సమిష్టి కృషితో ముందుకు వెళ్ళాలని, కార్మికులు లేబర్ యాక్టు ప్రకారం విధిగా భీమా చేయించుకోవాలని, కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించేందుకు ఎళ్ల వేళల అందుబాటులో ఉంటానని, అస్సోసియేషన్ అభివృద్ధికి పాటు పడుతానని, సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగిలి సాగర్, తులాభాలయ్య, భూమా గౌడ్, జిల్లా అధ్యక్షులు మిడ్డిదొడ్డి సత్యనారాయణ, అస్తపురం బాబు, బొంతల నరసయ్య, పిట్టల లక్ష్మణ్, భీమయ్య, సుధాకర్, వలియోద్దీన్, రాజవలి తదితరులు పాల్గొన్నారు.

### స్పెషల్ సమరై రివిజన్ క్యాంపులను

# సమర్థవంతంగా నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

కలెక్టర్ బిఎల్వోలకు పలు సూచనలు చేస్తూ ఇంటింటా సర్వేతో పాటు,మృతిచెందిన వలస వెళ్లిన పేర్లు తొలగించి అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయడం,డబుల్ ఓటరుగా నమోదు చేయడం,డబుల్ ఓటర్లు,చనిపోయిన వారి తొలగింపునకు ధరఖాస్తులను స్వీకరించడం ఫామ్-6 ద్వారా చేపట్టే కార్యచరణ గురించి వివరించారు.ఓటర్ నమోదుతో పాటు ఇతర మార్పులు చేర్పులు కొరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.అనంతరం ఓటరు జాబితాలో సవరణలు చేసి నిర్దేశించిన సమయంలోపు తుది జాబితాను ప్రకటిస్తారని అన్నారు.బూత్‌స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంపు నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని,ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు.ఆగస్టు 26 నుంచి 27,సెప్టెంబర్ 2,3 తేదిల్లో పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి రెండో ఓటర్ జాబితా సమర్థవంతంగా నిర్వహిస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనిల్,అర్బన్ తహాశీల్దార్ కె.వరందన్,సంబంధిత బిఎల్వోలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఈటల వీరాభిమాని మృతి

**-జమ్మికుంటలో విషాదం**

**- సంతాపం తెలిపిన ఈటల రాజేందర్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన కల్లెపెల్లి రమేష్ (35) అనే యువకుడు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు బలంగా డీకొనడంతో రమేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే నిరుపేద కుటుంబానికి చెందిన కల్లెపెల్లి రమేష్ తల్లిదండ్రులకు రెండోవ కుమారుడు, రమేష్ అన్న రెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. రమేష్‌కు గత 20సంవత్సరాలుగా మాజీ మ ంత్రి, హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు నియోజకవర్గంలోనే అత్యంత వీరాభిమాని, రాజకీయ పార్టీలతో రమేష్‌కు సంబంధం లేదు. ఈటల రాజేందర్ ఏ పార్టీలో ఉంటే ఆయన ఆ పార్టీలో ఉంటాడు. పొద్దస్థమానం రెండు హోటళ్లలో మాస్టర్‌గా పనిచేస్తూ కష్టపడి సంపాదించడమే రమేష్‌కు తెలిసిన విద్య. అలాంటి రమేష్ ఆదివారం ఉదయం హోటల్ యజమానిని సెలవు అడిగి, కొడవటంచ (కొటంచ) లక్ష్మినర్సింహ ఆలయానికి వెళ్లి దేవుడిని దర్శించుకుని తిరిగి జమ్మికుంటకు వస్తుండగా, మొగుళ్లపల్లి గ్రామ సమీపంలో ప్రమాదం జరిగి మృతి చెందిన వార్త జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో విషాదాన్ని నింపింది. 2004 సంవత్సరం నుండి ఈటల రాజేందర్‌కు అత్యంత విధేయత కల్గిన కార్యకర్తగా, బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ఆయన కోసం జెండాలు కట్టడం, ఫ్లెక్సీలు కట్టడం, ర్యాలీ నిర్వహించడం, ఈటల రాజేందర్ విజయమే, తన జీవిత విజయంగా రమేష్ ఎంచుకునేవాడు. 2021ఉప ఎన్నికల సమయంలో ఈటల రాజేందర్ బిజెపిలోకి వెళ్తే ఆయన వెంట రమేష్ తన వెంట ఉన్న యూత్ బలగాన్ని తీసుకుని బిజెపిలోకి వెళ్లారు. 2018 సాధారణ ఎన్నికల్లో ఈటల రాజేందర్ గెలుపు కోసం, శబరిమలైకి మాల వేసుకుని పోయిన రమేష్ దేవుని సన్నిదానం మెట్లవద్ద ఈటల రాజేందర్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని, ఫ్లెక్సీ చేతపట్టుకుని నినాదాలు చేసిన సంఘటన ఆనాడు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలలో ఆపాల గొపాలాన్ని సృష్టించింది. రోడ్డు ప్రమాదంలో రమేష్ మృతి చెందడం పట్ల జమ్మికుంటలో బిజెపి పార్టీ శ్రేణులు విషాదంలో మునిగిపోయారు. రమేష్‌కు భార్య తల్లిదండ్రులు ఉన్నారు.

### ఈటల ప్రగాఢ సంతాపం..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కల్లెపెల్లి రమేష్ మరణం తనను ఎంతగానో కలిచివేసిందని, అంతటి వీరాభిమాని నాకు దూరం కావడం దురదృష్టకరం అన్నారు. రమేష్ కుటుంబానికి ఈటల రాజేందర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రమేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ఈటల రాజేందర్ భావోద్వేగంతో అన్నారు. రమేష్ మృతి వార్త జమ్మికుంట పట్టణంలో హోటల్ వా ్యపారులను, ఆయనతో పనిచేసే హోటల్ కార్మికులను దు:ఖ సాగరం ముంచివేసింది.

# ఉల్లంపల్లి గ్రామస్థుల యాభై ఏళ్ళ కల నెరవేరుతున్న వేళ

**-ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న సర్పంచ్, గ్రామస్థులు**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి సుందరగిరి నుండి గత యాభై ఏళ్ళుగా బీటి రోడ్డు (థార్) లేక గ్రామస్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. నిత్యం పదుల సంఖ్యలో విద్యార్థులు ఇతర గ్రామాలకు వెళ్ళి చదువుకోవాలంటే ఇదే రోడ్డు నుండి వెళ్ళాల్సి ఉంటుంది. రోడ్డు సరిగా లేకపోవడంతో ఈ గ్రామానికి కొద్ది రోజుల పాటు బస్సు సౌకర్యం ఉంటుంది, మరో కొద్ది రోజులు బస్సు సౌకర్యం నిలిచిపోతుంది. వర్షం పడిందంటే అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి. ఇలాంటి రోడ్డు బాగుచేయాలని గ్రామస్థులు ఎన్నో ఏళ్ళ నుండి ధర్నాలు, రాస్తారోకోలు, పోరాటాలు చేసినప్పటికి మొర ఎవ్వరు అలకించలేదు. ఇన్ని ఏండ్ల పాటు ఇందుర్తి, హుస్నాబాద్ నియోజక వర్గాలను పాలించిన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా రోడ్డు గురించి ఆలోచించలేదు. గత 2018 ఎన్నికల ప్రచార సమయంలో మా గ్రామానికి రోడ్డు వెయ్యని ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌ను సైతం రానివ్వమని అడ్డుకున్న విషయం కూడా తెలిసిందే. ఎట్టకేలకు అదే ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ దాదాపు రెండు కోట్ల రూపాయలతో బీటి రోడ్డు మంజూరు చేసి శనివారం రోజున శిలాఫలకానికి శంకుస్థాపన చేసి ఉల్లంపల్లి గ్రామస్థులను సంతోషపరిచారు. చిరకాల కోరిక నేరవేరుతున్న వేళ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, సంతోషంతో ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు జై అంటు నినాదాలు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కారణాలు చెప్పకుండా వీలైనంత తొందరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని, రోజువారి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ చెప్యాల మమత

ఉల్లంపల్లి గ్రామానికి రెండు కోట్ల రూపాయలతో బీటి (థార్) రోడ్డు మంజూరు చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్‌కు సర్పంచ్ చెప్యాల



మమత-మమత శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎన్నో ఏండ్ల మా గ్రామస్థుల కోరిక నెరవేరుతున్న సందర్భంగా ఆనందంగా ఉన్నదని అంటున్నారు. ఉపసర్పంచ్ పోలోజు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని ఆయా గ్రామాల్లో బిఎల్ఓల ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల దృష్ట్యా ఓటరు నమోదు కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేసింది. ఓటరు నమోదు కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ పాషా గంగారం,ఉషన్నపల్లె,పెగడపల్లి,మంగపేట గ్రామాలలో పరిశీలించారు.ఫామ్ 6,7,8 ఓటర్ నమోదు చేసుకున్న వారి దరఖాస్తులు స్వీకరించే విషయంపై పలు కేంద్రాలను తహసీల్దార్ పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన వారు తప్పకుండా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 2,3 వ తేదీలలో కూడా ఆయా గ్రామాల్లో ఉన్న బిఎల్‌వోల ఫామ్ నింపి ఇవ్వాలని కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్ఐ వైశాలి ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# యంత్రంలో చిక్కుకొని చేతికి తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఉగిలే జలేందర్ 21 సంవత్సరాల యువకుడు గడ్డిని కోసే యంత్రంలో చేతు చిక్కుకోవడంతో అర చేతు పూర్తి స్థాయిలో తెగి పోయింది. జలంధర్ తన పాడి పశువుల కోసం గడ్డిని యంత్రం ద్వారా కోస్తుండగా, ఒక్కసారిగా అరచేతు యంత్రంలోకి పోవడంతో చేతు తెగిపోయింది. అర చేతు తెగిపోయి తీవ్రంగా రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వేములవాడకు తరలించగా, భారీ గాయం కావడంతో గ్రామ సర్పంచ్ అంబిరి కల్పన నరేష్ జలంధర్‌ను మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని చల్మెడ ఆసుపత్రికి తరలించారు. జలంధర్ గతంలో రోడ్డు ప్రమాదంలో కూడా తీవ్రంగా గాయపడ్డాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం కోసం దాతలు ఆదుకోవాలని సర్పంచ్ కల్పన నరేష్ కోరారు.

# హెడ్ కానిస్టేబుల్ మృతదేహం లభ్యం..

తిమ్మాపూర్ ప్రభాత వార్త:



కాకాతీయ కాల్వలో గల్లంతైన హెడ్ కానీస్టేబుల్ దుండే మల్లయ్య మృత దేహం శనివారం లభ్యమైంది. మానకొండూర్ మం డలం ముంజం పల్లి గ్రామ శివారులో కాక తీయ కెనాల్‌లో కొట్టుకుపోతున్న మృత దేహాన్ని చూసిన స్దానికులు పోలీ సులకు సమాచారం అందించడంతో తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి సంఘటన స్దలానికి చేరుకొని మృత దేహాన్ని వెలికి తీశారు.పోస్టు మార్టం కోసం కరీంనగర్ ఆసత్రికి తరలించారు.

# బిసిలకు సామాజిక న్యాయం,రాజకీయ అధికారం బిఎస్‌పి తోనే సాధ్యం

ఎలిగేడు,ప్రభాతవార్త :



76 ఏండ్లుగా కాంగ్రెస్,బిజెపి,టిడిపి,బిఆర్ఎస్,పాలనలో సామాజిక,రాజకీయ అణచివేతకు గురైన బిసి వర్గాలు ఇకనైనా మేలుకొని అగ్రకుల రాజకీయ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకొని రాష్ట్రంలో రెడ్డి,వెలమ,కమ్మలు అసెంబ్లీకి వెళుతూ అధికారం అనుభవిస్తునరని బిఎస్‌పి ఎలిగేడు మండల అధ్యక్షుడు మారం సతీష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఎలిగేడులో సమావేశంలో మాట్లాడుతూ బిసిలకు ఉచిత పథకాలు పేరు మీద బహుజనలను మోసం చేస్తూ అన్యాయం చేస్తూ అగ్రకులాలు అధికారం అడ్డు పెట్టుకొని విద్య,వైద్యం,భూమి,ఇసుక,మట్టి, గనులు,బొగ్గు,కరెంటు,నీళ్ళు,దోపిడి చేస్తూ ధన బలంలో ప్రజలను ప్రలోభాలకు గురిచేసి అగ్రకుల పార్టీలు అధికారం రావాలని చేస్తున్నాయని రానున్న ఎన్నికలలో బిసి,ఎస్‌సి,ఎస్‌టి మైనార్టీలు అందరూ ఏకమై పెద్దపల్లి నియోజకవర్గంలో బిఎస్పిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముత్యం రంజిత్ ముదిరాజ్,పురేళ్ల నరేష్‌గౌడ్,బాసంపల్లి నగేష్,అల్లి రమేష్,దుబాసి తిరుపతి,ఇరుగురాల సాగర్,కనకం విజయ్, తాండ్ర స్వామి,న్యాతరి అజయ్,పురేళ్ల ప్రవీణ్,వంశీ,న్యాతరి ప్రశాంత్, సతీష్‌లు పాల్గొన్నారు.

# దేశాన్ని మోసం చేసిన వ్యక్తి కేబినేట్ హోదా ఇవ్వడం సరికాదు

కథలాపూర్, ప్రభాతవార్త

పౌరసత్వం వివాదం వల్ల వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబుకు టికెట్టు నిరాకరించి మరో వ్యక్తి టికెట్టు కేటాయించారని, దేశాన్ని మోసం చేసిన రమేష్‌బాబు కేబినేట్ హోదా కలిగిన ప్రభుత్వ వ్యవసాయ రంగ సలహాదారునిగా నియమించడం దారుణమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీంలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని మోసం చేయాలని అనుకున్న వ్యక్తి ప్రభుత్వాన్ని మోసం చేయడానికి వెనుకాడడన్నారు. రమేష్‌బాబు ఏ హోదాలో ఉన్న జర్మనీలోనే ఉంటాడని, తెలంగాణ ప్రభుత్వంకు కానీ, ప్రజలకు సేవ చేయడన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆధరించి ఆది శ్రీనివాస్‌ను గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్లకొండ లింగాగౌడ్, కిషాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిడుగు జలపతిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నేత హరిప్రసాద్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, ఏలేటి వంశీ, మారు తిరుపతిరెడ్డి, పుటుకపు సంజీవ్‌రెడ్డి, బొట్ల శేఖర్, జలపతి, రాజేందర్, మనోజ్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మధుమేహ వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, మహిళా క్లబ్ కోటి నవదుర్గాల ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ తాండ్రియాల బ్యాంక్ వద్ద ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వనపర్తి చంద్రమోహన్, వనపర్తి రమ్యలు మాట్లాడుతూ మధుమేహం వల్ల కలిగే దుష్పరిణామాలు, తీసుకోవాల్సి న ముందు జాగ్రత్తలు ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌ల ప్రధాన కార్యదర్శులు కుందారపు మహేందర్, కుందారపు ప్రేమలత, కోశాధికారులు కొండబత్తిని అనంత కృష్ణప్రసాద్, కొండబత్తిని రాధిక, క్లబ్ నాయకులు పోతని ప్రవీణ్‌కుమార్, దండంరాజు స్వరాజ్, నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అవును పోలీసులకు అప్పగింత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వివేకానంద రోడ్‌లో గత నాలుగు రోజుల క్రితం ఆవు, తన పిల్ల కనబడింది. అట్టి ఆవుకు సంబంధించిన ఆవు పిల్లను గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీపై వచ్చి ఎత్తుకుపోయారు. ఆ ప్రాంత యువకులు కౌన్సిలర్ మాడవేని నరేష్‌కు సమాచారం అందించడంతో నరేష్ పోలీసులకు సమాచారం అందించి అట్టి ఆవును పోలీసులకు అప్పగించారు. ఆట్టి ఆవు పిల్లను గుర్తించాలని పోలీసులను నరేష్ కోరగా, సమాచారం అందించిన యువకులను నరేష్ అభినందించారు.

## ముస్లీం డిక్లరేషన్ డిమాండ్లు సిఎం పరిష్కరించాలి

**-ముస్లీం జాక్ కన్వీనర్ సలీం పాషా**

గంభీరావుపేట, ప్రభాతవార్త:




తెలంగాణ ముస్లీం డిక్లరేషన్‌లోని 22 డిమాండ్లను సిఎం కెసిఆర్ వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ముస్లీం ఆర్గనేజేషన్స్ జాక్ రాష్ట్ర కన్వీనర్ సలీం పాషా డిమాండ్ చేశారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్లీం ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ముస్లీం డిక్లరేషన్ ఆవిష్కరణ మరియు సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాల సిఎం కెసిఆర్ పాలనలో ముస్లీంలకు అన్ని రంగాలలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. సరైన రాజకీయ ప్రాతినిధ్యం , నామినేటెడ్ పదవులలో న్యాయం జరుగడం లేదన్నారు. 14 శాతం జనాభా ఉన్న ముస్లీంలకు బడ్జెట్‌లో సరైన వాటా లభించడంలేదన్నారు. పది సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలు నేటికి అమలు కాలేదని, అత్యంత పేదరికంలో ఉన్న ముస్లీంల కోసం ఏ ఒక్క ప్రత్యేక పథకం ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. దగాపడ్డ ముస్లీంల సమస్యలను రాజకీయ ఎజెండా మీదికి తీసుకరావడానికి 22 డిమాండ్లతో తెలంగాణ ముస్లీం డిక్లరేషన్ రూపొందించడం జరిగిందన్నారు. డిక్లరేషన్ డిమాండ్లను ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే పరిష్కరించి ముస్లీంల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ది చాటుకోవాలన్నారు. లేని పక్షంలో రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ముస్లీంలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ముస్లీం డిక్లరేషన్‌కు స్పష్టత ఇచ్చిన పార్టీలకే ఈ సారి ఎన్నికలలో ముస్లీంలు మద్దతు పలుకుతారని, లేని పక్షంలో ముస్లీం ఓటు విలువ ఏ విధంగా ఉంటుందో తెలియచెప్తామన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ మహ్మద్ అన్సారి, జాక్ కో- కన్వీనర్ స్కైబాబా, జాక్ రాష్ట్ర నాయకులు సయ్యద్ నవాజ్, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా జెఎసి ఇంచార్జీ సయ్యద్ రసూల్, ఎల్లారెడ్డిపేట ముస్లీం కమిటి అధ్యక్షులు షేక్ షాదుల్లా, జెఏసి నాయకులు హమీద్, అమేర్, తాహెర్, అర్మాన్, వసీం, సుమేర్, గౌస్, అన్వర్, ఖలీల్ పాషా, ఇర్ఫాన్, రఫీక్, తాజుద్దీన్, ముస్తాఫాలతో పాటు పలువురు ముస్లీం యువకులు పాల్గొన్నారు.

# మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీష్



మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 27 :

బీసీల ద్రోహి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని మానకొండూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముక్కెర సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60శాతం కలిగిన బీసీలకు 20శాతం, అరశాతం ఉన్న వెలమలకు 16శాతం, 5శాతం ఉన్న రెడ్డిలకు 33శాతం శాసనసభ ఎన్నికల అభ్యర్థులుగా కేటాయించడం సరైంది కాదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక బీసీలకు అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందని అనుకుంటే అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలను ఓటు బ్యాంకింగ్‌గా మాత్రమే ప్రభుత్వాలు వాడుకుంటున్నాయని ఆరోపించారు. బీసీల హక్కులపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీసీలకు 70శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఓటర్ నమోదు కార్యక్రమం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో కొత్త ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుంపల నర్సరాజనర్సయ్యలు మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## "గడప గడపకు కాంగ్రెస్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో సోమవారం నుండి చేపట్టే గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కోరుట్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై గడప గడపకు కాంగ్రెస్ కార ్యక్రమాన్ని స్థానిక అష్టలక్ష్మీ ఆలయం నుండి ప్రారంభించనున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రతి ఇంటింటికి వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువజన కాంగ్రెస్ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## యాదాద్రిలో కోరుట్ల శిరిడి సాయి భజన మండలి

కోరుట్ల, ప్రభాతవార్త



శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ది చెందిన యాదాద్రిలో నెలరోజుల అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం భక్తి భజన సంగీత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార ్యక్రమానికి షిరిడి సాయి భజన మండలి కోరుట్ల సభ్యులను ఆహ్వానించగా, భజన మండలి సభ్యులు యాదాద్రి పుణ్యక్షేత్రంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీలకంఠం శ్రీనివాస్, నార్ల ప్రకాష్, ఎక్కలదేవి ఆనంద్, కోటగిరి నాగభూషణం, వేముల రవి, అల్లె నారాయణ, పవన్‌కుమార్, అజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కళాశ్రీ గుండేటి రాజు కళా సేవ అభినందనీయం

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాలకు చెందిన ప్రముఖ కళాకారుడు,కళాశ్రీ అధినేత గుండేటి రాజుకు కళా సేవా పురస్కారం అందుకున్న శుభ సందర్భంలో ఆదివారం నాడు దేవిశ్రీ గార్డెన్‌లో అభినందన ఆత్మీయ వేడుక ఘనంగా జరిగాయి. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక సిఎం కెసిఆర్ ఆద్వర్యంలో కళలకు కళాకారులకు, తెలంగాణ యాసా భాషకు ఈ కళా రంగాలను బయటకు తీసి ప్రతి కళాను పండుగగా జరిపిస్తున్న ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ ఆత్మీయ అభినందన రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ,కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త నిర్వహణలో వేడుకల్లో మద్దెల సరోజన,భువనగిరి దేవయ్య,ఉజగిరి జమున,కటుకం కవిత,అలిశెట్టి రాజు,లక్కరాజు శ్రీలక్ష్మి,కల్లెపల్లి సరళ,మల్లారపు రాజు,కందుకూరి నాగరాజు,సంకోజి వెంకట రమణ,మామిడిపెల్లి శ్రీనివాస్,పెండెం మహేందర్,బద్రి శ్రీనివాస్, వంగల భాస్కరాచారి, మద్దెల ప్రభాకర్, గుడి కందుల శ్రీనివాస్,బట్టు రాజేంధర్,రుద్రంగి గోపాలకృష్ణ,నంబి నర్సింహామూర్తి,వేణు మాధవ చార్య,దూడం శ్రీశైలం, వనమాల నిరంజన్,ఓల్లాల గంగాధర్,కోరుకంటి రాము,గాజుల రాజేంధర్, పల్లెర్ల సురేంధర్, గాజుల నాగరాజు,గుండేటి రాజు,చేస్తున్న కళాసేవాకు పూలమాలలతో శాలువాతో సన్మానించి పలువురు జ్ఞాపికలు అందజేశారు.

# భూమి కోసం పేద కుటుంబాల పోరాటం తెలంగాణ ప్రభుత్వం

## బీదలను చిన్నచూపు చూస్తుందని బాధితుల ఆరోపణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండల మోతె శివారులోని నల్లగుట్ట ప్రాంతంలోని 107/1 సర్వే నెంబర్‌లో 124.28 ఎకరాలు ప్రభుత్వ భూమి కలదని ఎస్సీ,ఎస్టీ బిసి వర్గాలకు చెందిన కటిక బీదలైన 200 కుటుంబాలు ఇండ్ల స్థలాల కోసం చెట్లు రాళ్లను తొలగించి చదును చేసి సిపిఎం జెండాలను పాతి తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి గుగులోతు తిరుపతి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 58 జీవో నెంబర్ ప్రకారం 120 గజాల ఇండ్ల భూమి స్థలం ఇవ్వాలని ఉందని గుర్తు చేశారు. జగిత్యాల ప్రాంతంలోని అట్టడుగు స్థాయి కటిక నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో కిరాయిలు కట్టలేక రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు ప్రతి పేదవాడికి కూడు,గూడు కల్పించాలని తెలియజేస్తుందని అన్నారు. పేదల పక్షాన ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసే వరకు పేదల పక్షాన సిపిఎం పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని తిరుపతి నాయక్ బాధితులకు భరోసా ఇచ్చారు.

# దళితులను విస్మరిస్తున్న భారాస ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



దళితులను భారాస ప్రభుత్వం విస్మరిస్తుందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ తమ పార్టీ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చాక మాట తప్పారని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక ధర్మపురి నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న మీడియా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని, అందుకు తానే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ గిరిజన వసతి గృహాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక్కసారైన వసతి గృహాలను సందర్శించడం లేదని అన్నారు. రాష్ట్రంలో నూతన సచివాలయం, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు నిర్మించడానికి ప్రభుత్వం వద్ద డబ్బులు ఉంటాయి కానీ,పేదవారికి ఇండ్లు నిర్మించడానికి డబ్బులు ఉండవని విమర్శించారు. ఇతర పార్టీల్లోని వారిని తమ భారాస పార్టీలో కలుపుకునే దానిపై పెట్టిన శ్రద్ధ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పెట్టారని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్,చిలుముల లక్ష్మణ్,రఫీయొద్దిన్, సీపతి సత్యనారాయణ,ఆశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమతా సొసైటి ఆధ్వర్యంలో నీట్ ర్యాంకర్లకు ఆత్మీయ సన్మానం

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*



సమతాసొసైటి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో నీట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఉపాధ్యాయులు రౌతు శుభాకర్ కిరణ్ బీబి దంపతుల కుమార్తె రౌతు హిమని, ల్యాబ్ టెక్నీషియన్ డోంగ్రి మల్లయ్య నిర్మల దంపతుల కుమారుడు డోంగ్రి నేహిత్, డిగ్రీ కళాశాల లెక్చరర్ ముంజం రాజేశ్వర్ సరోజ దంపతుల కుమారుడు నీల్ ఆర్మన్‌లు ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్‌లో వివిధ కళాశాలల్లో సీటు సాధించిన సందర్భంగా వారికి ఆత్మయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సమతా సొసైటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన వైద్య వృత్తిలో స్థిరపడి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సొసైటి అధ్యక్షులు దుర్గం మోహన్, ప్రధాన కార్యదర్శి డోంగ్రి సంతోష్, సభ్యులు దుర్గం జనార్ధన్, తిరుపతి, విస్తారు, గజానన్, జయదేవ్ అబ్రహం, రాంచందర్, భగవాన్, దేవాజి, రవికుమార్, సదాశివ్, కేశవ్, కౌన్సిలర్ డోంగ్రి సునిల్, మహిళా సభ్యులు సుమిత్ర బాయి, సంధ్య, సుజాత, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# టిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల పోరండ్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు గట్ల బాలకృష్ణ,మిత్రులు చిర్ర మారుతి మేడపట్ల శేఖర్,కొలపాక అరుణ్,బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే రవి,నాయకులు ఆరే తిరుపతి,అంకం సతీష్,ఎల్ల రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

# రేనే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని కటిక వాడలో అభయ చారిటబుల్ హాస్పిటల్‌లో రేనే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో గుండె వ్యాధి నిపుణులు డా. దినాకర్ తాటిమట్ల,డా. తిరుపతిచే గుండె సంబంధిత,నరాల బలహీనత,సీజినల్ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 200 మందికి పైగా ఈ సేవలను వినియోగించుకోవడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి నటువంటి రేనే హాస్పిటల్ యాజమాన్యం వారికి అభయ హాస్పిటల్ యాజమాన్యం ,ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా జెట్టి రాజన్న

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా జెట్టి రాజన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముదిరాజ్ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించగా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో రాజన్నను అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని కోరుకోగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పారిశుద్య పనులు పరిశీలించిన ఎంపిడివో

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పారిశుద్య పనులను ఎంపిడివో సురేష్‌బాబు ఆదివారం పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా వివిధ కాలనీల్లో బ్లీచింగ్ పౌడర్, సోడియం క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయించారకు. రోడ్డు శుభ్రం చేయడంతోపాటు మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలుచేపట్టారు. ఇందులో హెల్త్ సూపర్‌వైజర్ దత్తురాం, సిబ్బంది గడ్డం సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీపై స్పష్టతతో మంత్రి నియోజకవర్గంలో అడుగుపెట్టాలి

**-కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి**



మల్లాపూర్ - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన కనకసోమేశ్వర ఆలయం కొండపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన నిమిత్తం విచ్చేయనున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ మొట్టమొదటిసారిగా మల్లాపూర్ మండల కేంద్రంలో అడుగుపెడుతున్న తరుణంలో ఈ ప్రాంత రైతులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న చిరకాల వాంచగా మిగిలిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభంపై స్పష్టత ఇవ్వాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సొంత నియోజకవర్గంలో ఇథ నాల్ ఫ్యాక్టరీ మంజూరు అయితే అక్కడ ఆ ప్రాంత రైతులు వద్దని వ్యతిరేకిస్తే వేరే ప్రాంతానికి మార్చిన తరుణంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న ఏకైక షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు పునరుద్దరించడం లేదని డిమాండ్ చేశారు. ఈ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సొంత మండలంలోని షుగర్ ఫ్యాక్టరీపై దయ చూపడం లేదని టిఆర్ఎస్ ప్రభుత్వంలో సాధ్యపడనిది ఏది లేదని తెలిపే మీ ఎమ్మెల్యేలు, ఎంపిలు ఎందుకు షుగర్ ఫ్యాక్టరీపై పై ఇంత చిన్నచూపు చూస్తున్నారో మా రైతులకు అర్థం కావడం లేదన్నారు. రైతులు మీకు అవసరం లేదా మా రైతులు వేసే ఓట్లు లెక్కకు రావా అని ప్రశ్నించారు. షుగర్ ఫ్యాక్టరీపై పునరుద్దరణపై స్పష్టతతో మంత్రి ఈశ్వర్ నియోజకవర్గంలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు.

# కరాటెలో ప్రతిభ కనబరిచిన మెట్‌పల్లి విద్యార్థులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

జెకెఎఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జిల్లా మెట్‌పల్లి మండల ప్రధాన శిక్షకులు పి.వంశీనాయుడు ఆధ్వర్యంలో బెల్ట్ ప్రశంసా పత్రాల ప్రధానోత్సవం కార్యక్రమం మెట్‌పల్లి కుబ్సింగ్ కుంట పార్క్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్‌కుమార్ హాజరై విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈమేరకు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కరాటే ఉత్తమ ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులకు మెరిట్ విభాగంలో గెలుపొందిన విద్యార్థులకు పథకాలు అందజేశారు. ఇలాంటి కరాటే విద్యలు విద్యార్థులకు వ్యక్తిత్వం, శారీరక, మానసిక వికాసానికి ఎంత ఉపయోగపడుతుందని యువత, విద్యార్థులు ఆసక్తితో కరాటేను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్‌కుమార్, మండల ప్రధాన శిక్షకులు వంశీనాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు,



విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బూత్ కమిటీ సమావేశం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. బూత్‌స్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతంచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నింటి రాజు, కడారి అశోక్ రావు, ఎల్లంకి రాజు, సోదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, కామణి రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్, ఎలివేణి తిరుపతి, సంపత్, హరీష్, సత్యనారాయణ, శ్రీనివాస్, బాబు శెట్టి, ఎల్లంకి వేణుగోపాల్, రాజేంద్ర ప్రసాద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్సైలకు ఘనంగా సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 27 :



మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన మొగిలి అన్వేష్‌యాదవ్, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నర్మెట నరేందర్ అనే ముగ్గురు యువకులు ఇటీవల పోలీస్ శాఖలో ఎస్సైగా ఉద్యోగం సాధించారు. ఆదివారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతానాగరాజు, యూత్ ఆధ్వర్యంలో ముగ్గురు ఉస్సైలకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా సీతానాగరాజు మాట్లాడుతూ మాగ్రామంలో మొగిలి అన్వేష్‌యాదవ్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నర్మెట నరేందర్ ముగ్గురు పేద కుటుంబాలకు చెందిన యువకులు కష్టపడి ఎస్సై ఉద్యోగం సాధించి గ్రామానికి మంచిపేరు తీసుకువచ్చారని కొనియాడారు. నూతనంగా ఎంపికైన ఎస్సైలను గ్రామ యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని హెచ్ఎంఎస్ ఆఫీస్‌లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం ఆదివారం జరిగింది. కార్మిక సంఘాల కన్వీనర్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఒకే దఫా 23నెలల ఏరియర్స్ ఆగస్టు నెల వేతనంతో కలిపి సెప్టెంబర్‌లో చెల్లించాలని కోల్ ఇండియా సర్క్యులర్ జారీ చేసిందని, సింగరేణి మాత్రం దీనిపై యాజమాన్యం జారీ చేయకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఐ.క్రిష్ణ,గట్టన్న, విశ్వనాథ్, రాములు, జక్కుల నారాయణ, దేవి సత్యం, ఎస్ఎన్.మల్లేష్, రామక్రిష్ణ, పోషన్న, పోగుల శేఖర్, శ్రీధర్, చంద్రగిరి శంకర్ తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త



# సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి మేలుకరం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

నిత్య జీవితంలో సైకిల్ తొక్కడంతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ఖానాపూర్ సైక్లింగ్ క్లబ్ ఫౌండర్ వాల్గొట్ కిషన్ తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండలంలోని పాత దాంరాజ్‌పల్లి, వాల్గొండ గ్రామస్థులకు సైకిల్ తొక్కడం వలన కలిగే ప్రయోజనాలు గురించి వాల్గొట్ కిషన్ అవగాహన కల్పించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన ఉభకాయం రాదని, బిపి, చక్కెర వ్యాధులు అదుపులో ఉంటాయని ఇటీవల కాలంలో చాలా మంది ఆకస్మికంగా గుండె పోటుతో మృతి చెందుతున్నారాని తెలిపారు. సైకిల్ తొక్కడం వలన రోజంతా చురుకుగా ఉంటారాని పర్యావరణం కాపాడవచ్చని సైక్లిస్టులకు ఎలాంటి జరిమానా ఉండదన్నారు. అలాగే రోజురోజుకు తరిగిపోతున్న పెట్రో నిక్షేపలను కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీరాములు, వేణుగోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుతో రాజ్యాధికారం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఓటు హక్కుతోనే రాజ్యాధికారం సాదించవచ్చని మల్లాపూర్ తహసీల్దార్ లకవత్ వీర్‌సింగ్ నాయక్ తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో నిర్వహించిన ఓటర్ నమోదు కార్యక్రమంను తహసీల్దార్ పరిశీలించారు. ఈమేరకు తహసీల్దార్ మాట్లాడుతూ 18సం.లు నిండిన ప్రతి ఒక్క యువతి యువకుడు ఖచ్చితంగాతమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్గిఉండాలని అంతే బాధ్యతగా ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగంచుకోవాలని తెలిపారు. ఆక్టోబర్ వరకు 18సం.లు నిండే వారు నూతన ఓటరు నమోదు కావాలని ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మహిపాల్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతునికి కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన గుమ్మల బుచ్చమ్మ(85) ఆనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో బీజేపీ బైక్ ర్యాలీ

**పాల్గొన్న ఎంపీ బండి సంజయ్**

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 27 :

మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన ముగింపు కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చెరువుకట్ట నుండి అలుగునూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అస్సాం ఎమ్మెల్యే కలిత, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, పుల్లెల పవన్‌కుమార్, దరువు ఎల్లన్న, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, మాడ వెంకట్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, మానకొండూర్ నియోజకవర్గ నాయకుడు గడ్డం నాగరాజు, సొల్లు అజయ్‌వర్మ, మండల ఉపాధ్యక్షుడు రాపాక ప్రవీణ్, ఏనుగుల అనిల్,



నాగసముద్రాల సంతోష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో మక్కాన్‌సింగ్‌ను ఆశీర్వదించండి

**- 21వ డివిజన్‌లో ప్రజలను కలిసి కాంగ్రెస్ నాయకురాలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కలిసి మనాలీ రాజ్‌ఠాకూర్ కోరారు. రామగుండం పట్టణంలోని 21వ డివిజన్ పరిధిలో గల సండే మార్కెట్ ఏరియాలోని ప్రజలను ఆమె కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పాలించిన వారేవరూ కూడా రామగుండంను అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు. కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేస్తూ ప్రజలను గాలికి వదిలేశారని అన్నారు. రామగుండంలో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. మక్కాన్‌సింగ్‌రాజ్‌ఠాకూర్ రామగుండం ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేస్తూ వస్తున్నారని అన్నారు. ఈ సారి అవకాశం కల్పిస్తే రామగుండం అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. కార్యక్రమంలో రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్, నాయకులు సిరిశెట్టి సతీష్ గౌడ్, ఎండి.మోయిన్, ఎండి.రషీద్, ఎండి.యూసఫ్ ఖాన్, ఎండి.చాంద్ పాషా, సింగం కిరణ్ గౌడ్, అల్లి శంకర్ రాజ్, ఎండి.అష్రఫ్ ఖాన్, గుర్రం అంజయ్య, మోజేస్, నాగరాజు తదితరులున్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చేస్తున్న పోరాటానికి మద్దతు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగిన మహాధర్నాకు తెలంగాణ లేబర్ పార్టీ మద్ధతు పలికింది. ఈ మహాధర్నాకు తెలంగాణ లేబర్ పార్టీ అన్ని జిల్లాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులను స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలని, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాల్లో 20శాతం రిజర్వేషన్ కేటాయించాలని, తెలంగాణ ఉద్యమకారులకు ప్రతి నెల పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్, దళిత బంధు, బిసి రుణాల్లో 20శాతం కేటాయించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించేందుకు పదువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కుట్టు శిక్షణ అందించి మిషన్లు పంపిణీ చేయరా...??

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం నూకపల్లి న్యాక్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి ఇంత వరకు వారికి ఉచిత కుట్టు మిషన్ లు అందజేయ లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి విభాగం అధ్యక్షులు శనిగరపు తిరుపతి ఆరోపించారు. న్యాక్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ లో ప్రత్యేకించి ఎస్‌సి, బిసి మహిళల కోసం ఉపాధి నిమిత్తం ఉచితంగా కుట్టు శిక్షణ ను అందించిన అధికారులు శిక్షణానంతరం వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా శిక్షణ పొందిన మహిళలకు కనీసం ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేయలేదని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి శిక్షణ పొందిన దాదాపు 60 మంది మహిళలకు కుట్టు మిషన్లతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్లమెంటరీ ఇంచార్జి, ఏఐసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని షేక్ సాహెబ్ పేట్ కాలనీకి చెందిన సోహాయిల్ ఆధ్వర్యంలో 150 మంది ముస్లిం మైనార్టీ యువకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. నిర్మల్ పట్టణంలో హజ్‌హౌజ్, షాదీఖానా, కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని చెప్పిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముస్లింలను తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, నాయకులు అల్లూరి మల్లారెడ్డి, అర్జుమన్ అలీ, ఖీజర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ నాయి బ్రాహ్మణ పిల్లలకు రాష్ట్ర సంఘం దాతృత్వం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ కులస్తుడైన శ్రీరాముల సమ్మయ్యతో పాటు భార్య ఇటీవల మృతి చెందగా అనాథలుగా మారడంతో తమ మండల నాయి కులస్థులతో సమాచారం అందించకగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి, రాష్ట్ర సలహాదారు బాల సుందర్, రాష్ట్ర నాయకులు శ్రీరాముల రమేష్, మండల అధ్యక్షులు కార్తీక్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ తో పాటు తదితరులు ఆదివారం ఆ గ్రామానికి చేరుకుని అనాథ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 21,516 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు.

## పచ్చునూర్‌లో యువత క్రీడా పరికరాలు పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 27 :



మండలంలోని పచ్చునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సీతానాగరాజు, యూత్ నాయకుల ఆధ్వర్యంలో పలు యువజన సంఘాల క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్స్, నెట్టు, టెన్నీస్ బాల్స్‌తో పాటు పలు క్రీడా పరికరాలను ఆదివారం అందజేశారు. గ్రామంలోని యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతున్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడా పరికరాలను అందజేసినట్లు సీతానాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

## అన్నబావు సాటే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :

భైంసా మండలంలోని వాలేగాం గ్రామంలో ఆదివారం సాహిత్య సామ్రాట్ అన్నబావు సాటే 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా అన్నబావు సాటే రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్‌ఎస్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లడుతూ అన్నబావు సాటే అణగారిన, పీడిత, రైతులు, కర్షకుల సమస్యలను తన రచనల ద్వారా తెలియజేశారని అన్నారు. దళితుల అభివృద్ధికోసం ఎంతో కృషిచేశారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## ఉచిత నరాల వైద్య శిభిరానికి మంచి స్పందన

సిరిసిల్ల టౌన్, ఆగస్ట్ 27, ప్రభాతవార్త ః



సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ కట్టమైసమ్మ దేవాలయంలో నిర్వహించిన ఉచిత నరాల వైద్య శిభిరానికి మంచి స్పందన లబించింది. ఆదివారం సిరి హస్పిటల్ ఆద్వర్యంలో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ సూర్యప్రకాష్ ఆద్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 300 మందిని ఉచితంగా పరీక్షలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌస్‌బాషా, కొండ ప్రతాప్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రెమేడియేషన్ మేషర్స్ కింద అల్లూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్జీ 2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. మొత్తం 324 మంది హాజరు కాగా, వారికి వైద్యులు వైద్య పరీక్షలునిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, అధికారుల సంఘం తరుపున రాంరెడ్డి, ఎసిఎంఓ ఏరియా ఆసుపత్రి రామగుండం రీజియన్ డాక్టర్ ఆర్.కిరణ్ కుమార్, కార్పొరేటర్ బాదె అంజలీ దేవీ, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ ఎం.నర్సింహా రావు, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఈ మురళీ క్రిష్ణ, సెక్టార్ 3 డిస్పెన్సరీ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఎస్టేట్స్ అధికారి సురేష్ బాబు, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర అధికారులు, నాయకులున్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు వినోద్‌కుమార్

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిదిలోని చాకుంట గ్రామంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్, బోయినిపల్లి శాసనసభ్యులు సుంకె రవిశంకర్‌లు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రైతుల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు. రానున్న అసెంబ్లి ఎన్నికలలో బిఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మెన్ జివి క్రిష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, చాకుంట సర్పంచ్ పెద్ది శంకర్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, టిఆర్‌ఎస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి ఉపాధ్యాక్షులు చీకట్ల రాజశేఖర్, ఆర్నకొండ ఎంపిటిసి గొల్లసునంద, గట్టయ్య, విడిసి చైర్మెన్ కొత్తూరి రాజేందర్, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, నాయకులు సీపెల్లి గంగయ్య, రాపెల్లి ఐలయ్య, పెద్దెల్లి అనిల్, నెరుమట్ల మల్లేశం, దండెక్రిష్ణ, గుడిపాటి వెంకటరమణారెడ్డి, సాంబయ్యపల్లి సర్పంచ్ డా. కొత్తపల్లి రామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.



# దేశ భద్రత.. ఆర్థికాభివృద్ధి బిజెపి పార్టీ లక్ష్యం

**- అస్సాం ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కోన్వర్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం వరుసలో మొదటి స్థానంలో నిలిచిందని, దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి, వ్యవసాయం, వాణిజ్యం, విద్య వంటి అన్ని రంగాలలోను దేశం అభివృద్ధి సాధించగల్గిందని ప్రధాని మోడి నాయకత్వంలో మన భారత దేశం ప్రపంచంలోని ఐదోవ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అస్సాం రాష్ట్ర బిజెపి శాసనసభ్యుడు ధర్మేశ్వర్ కోన్వర్ ఆదివారం హుజురాబాద్‌లో నిర్వహించిన ప్రవాస్ యోజన కార్యక్రమంలో వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మేశ్వర్ కోన్వర్ మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయవంతం మోడి ప్రభుత్వానికే దక్కిందని యావత్ భారత్ ప్రజలంతా గుర్తించిందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు మోడి ప్రోత్సాహం మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రంలో అధికార బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిందని, అదే రోజు తెలంగాణలోని మద్యం దుకాణాలకు లక్కీ డ్రాలు నిర్వహించిందని, ఆ పార్టీకి లిక్కర్‌కి ఉన్న అవినాభావ సంబంధం అలాంటిదని ధర్మేశ్వర్ కోన్వర్ ఎద్దేవ చేసారు. ముఖ్యమంత్రి కూమార్తె కవిత భారత దేశంలోని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద పొరాడారని, అయితే ఇటీవల బిఆర్‌ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో మహిళలకు కేవలం 6శాతం మాత్రమే సీట్లు కేటాయించారని, తెలంగాణలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత మీ నాన్నను ఎందుకు నిలదీయడం లేదంటూ ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డిని ప్రకటించారు. ఆనాడు తెలంగాణలో ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతుండగా, ఉద్యమకారులపై మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉద్యమకారులపై రాళ్లు రువ్విన తెలంగాణ వ్యతిరేకికి హుజురాబాద్ అసెంబ్లీ సీటు కేటాయించడం వల్ల 1200 మంది అమరవీరుల ఆత్మలు గోషిస్తున్నాయని ధర్మేశ్వర్ కోన్వర్ బిజెపి కార్యకర్తల సమావేశంలో ఘాటుగా దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. ఈ విషయంలో మీడియా హౌస్ కూడా సపోర్టు చేసిందని తెలంగాణ ప్రజలు తమ విలువైన ఓటును బిజెపికి వెయ్యాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రజల కోసం అంకిత భావంతో ఆహోరాత్రులు పనిచేస్తున్నారని, బండి సంజయ్ కుమార్, ఈటల రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వంటి బలమైన నాయకుల నాయకత్వంలో రేపు జరగబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధర్మేశ్వర్ కోన్వర్ జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 70కి పైగా అసెంబ్లీ స్థానాలు బిజెపి ప్రభుత్వం గెలుచుకుంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు బిజెపికి ఉన్నాయని, దేశ భద్రత, ప్రజల సామాజిక అభివృద్ధి ప్రభుత్వ ద్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, ప్రవాస్ యోజన కో-ఆర్డినేటర్ పుప్పాల రఘు, అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, బిజెపి సీనియర్ నేతలు నేరేళ్ల మహేందర్‌గౌడ్, బింగి కర్ణాకర్, గంగిశెట్టి రాజు, కుమార్, జీడి మల్లేష్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, శంకర్‌లతో పాటు జిల్లా పదాధికారులు, శక్తికేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంథని నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**- ప్రవాసీ ఎమ్మెల్యే సుశాంత్**

**మంథని - ప్రభాతవార్త :** అధికార బిఆర్‌ఎస్ ప్రతిపక్ష కాంగ్రెస్ వైఖరిలతో మంథని ప్రాంత ప్రజలు విసిగి పోయారని వచ్చే ఎన్నికల్లో మంథని నియోజకవర్గం ప్రజలు మార్పును కోరుకుంటున్నారని బిజెపి ప్రవాసీ అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ అన్నారు. ఆదివారం మంథనిలో జరిగిన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మంథని అసెంబ్లీ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు సింహాభాగంలో కాంగ్రెస్ పార్టీ పాలించిందని దీనిలో పివి నరసింహారావు నాలుగు సార్లు, శ్రీపాదరావు మూడు సార్లు, శ్రీధర్‌బాబు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారని ఆయన అన్నారు. అయినను మంథని నియోజకవర్గం అన్నిరంగాల్లో వెనుకబడిపోయిందని అభివృద్ధికి ఆమడ దూరంలోఉందన్నారు. ప్రధాని మోదీ సుపరిపాలనలో మన దేశం ప్రపంచానికి మార్గదర్శక మవుతుందన్నారు. రాష్ట్రాల అభివృద్ధికి బిజెపి పార్టీ బాటలు వేస్తుందన్నారు. తెలంగాణలో మాత్రం కుటుంబ పాలన నడుస్తూ అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాంలో కవిత పేరు ఉందన్నారు. ఆమెరికాలో మంచి ఉద్యోగాన్ని లక్షల్లో జీతాన్ని వదిలేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చందుపట్ల సునీల్‌రెడ్డికి కెసిఆర్ అన్యాయం చేశాడన్నారు. డబ్బుల కోసం టికెట్లు అమ్ముకునిన ఉద్యమకారులను మోసం చేసిన పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నాయకులు మంథని ప్రజలను మోసం చేసి వందల కోట్లు సంపాదించారని ఆయన ఆరోపించారు. ప్రజలను చైతన్యవంతుల్ని చేసి ప్రతి కార్యకర్త అవినీతి నాయకులను నిలదీసే విధంగా బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, జిల్లా అద్యక్షుడు రావుల రాంనాథ్, పార్లమెంటు కన్వీనర్ మల్లికార్జున్, గొట్టెముక్కుల సురేశ్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, మండల అధ్యక్షుడు రాజేందర్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్‌పటేల్, కొండపాక సత్యప్రకాశ్, రావర్తి సంతోష్, తోట మదూకర్ తదితరులు పాల్గొన్నారు.



# వార్తలోకెక్కుతున్న మాజీ మేయర్లు

**- నిన్న కొంకటి, నేడు రాజమణి - చేజారిన ఇద్దరు తొలి మేయర్లు**

**- కమలం వైపు చూస్తున్న రాజమణి ?**





**గోదావరిఖని, ప్రభాత వార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్లు ఇద్దరికీ ఇద్దరు అధికార బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేతో పొసగడం లేదనిపిస్తుంది. ఆ ఇద్దరు మాజీ తొలి మేయర్లను సమన్వయం పరచడంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర విఫలమైనట్లు కనిపిస్తుంది. ఇప్పటికే మాజీ తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ కోరుకంటి చందర్‌ల మధ్య విబేధాలు తలెత్తడంతో ఆయన అసమ్మతి నాయకులతో జత కట్టాడు. అసమ్మతి వాదులతో చేతులు కలిపి వారితో కలిసి సమావేశాలలో పాల్గొంటున్నారు. అసమ్మతి వాదులతో చేతులు కలిపి వారితో బహిరంగ సభలలో పాల్గొంటున్నారు. అంటే ఎమ్మెల్యే తనను మానసికంగా ఒత్తిడి తెచ్చారని, గాయపరిచారని అందుకే ఎమ్మెల్యేపై ద్వేషం పెంచుకున్నట్లు వాపోతున్నారు. మిత్రునిగా ఎంత ఆదరించినా ఆయన తనకు కనీస మర్యాద ఇవ్వలేదని, అందుకే ఆయనతో రాజీ పడటం సాధ్యం కావడం లేదని అంటున్నారు. ఏది ఏమైనా రాజకీయాలలో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనేది వాస్తవం కానీ భవష్యత్‌లో ఎలాంటి పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

**రాజకీయంగా ఎస్సెస్ గురువు... ఆయనతోనే పయనం: రాజమణి**

రాజకీయంగా తనకు రామగుండంలో మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ గురువు లాంటి వారని, ఇక నుంచి ఆయన నాయకత్వంలో పని చేస్తానని రామగుండం తొలి మహిళా మేయర్ జాలి రాజమణి తెలిపారు. వాస్తవానికి ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూడా తనను ఏ రోజు కూడా తనను ఏమీ అనలేదని ఆమె స్పష్టంగా చెప్పారు. కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా గెలుపొందాక ఆయన బిఆర్‌ఎస్ పార్టీలోకి రావడం, ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల ఫలితంగా నేను బిఆర్‌ఎస్ పార్టీలో పని చేయలేకపోయానని, ఇక రాజకీయంగా నేను గతిరవై సంవత్సరాల నుంచి కూడా సొమారపు సత్యనారాయణ నాయకత్వంలో పని చేస్తున్నానని, అందుకే ఈ సారి జరిగే ఎన్నికలలో సత్యనారాయణకే ప్రచారంలో పాల్గొంటానని ఆమె తెలిపారు. ఎన్నికలు మరో వంద రోజులకు పైబడి సమయం ఉన్నప్పటికీ రామగుండంలో రాజకీయ సమీకరణాలు మితిమీరిపోతున్నాయి. రానున్న కాలంలో మరోరకంగా పరిణామాలు జరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణం కనిపిస్తుంది.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**- చీకురాయిలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కేంద్రంలోని మోడీ సర్కారు, రాష్ట్రంలో కెసిఆర్ సర్కారులు పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నాయని, వీరి పాలనకు ప్రజలు విసిగిపోయారని, ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని చీకురాయి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ, పల్లె పల్లెకు విజ్ఞన్న కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని, ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం కింద ఇళ్లు లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి 6లక్షలు అందజేస్తామని, ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌తోనే పేదలకు అందుబాటులోనే పాలన అందుతుందని, ఈసారి కాంగ్రెస్ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కదర్ల శ్రీనివాస్, అరే సంతోష్, కట్కూరి సుధాకర్ రెడ్డి, సయ్యుద్ మసర్త్, సిరవేన స్వప్న, ఓదెలు, శ్రీనివాస్, నార్ల సదయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నర్ల కుమార్, పెంచాల మల్లయ్య, అజయ్, బండ శ్రీనివాస్, చెవుల తిరుపతి, గన్నమనేని తిరుపతి రావు, తిరుమలేష్, జడల రాజు, కొలిపాక శ్రావణ్ తదితరులున్నారు.



# అన్ని వర్గాలకు అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉజ్వల పార్క్ సమీపంలోని నూతనంగా నిర్మించిన కురుమ సంఘం విద్యార్థి భవనాన్ని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ను కురుమ సంఘం ప్రతినిధులు ఒగ్గుడోలుతో స్వాగతం పలికి గొంగడితో సన్మానించారు. 2022-2023 సంవత్సరంలో ప్రతిభావంతులైన విద్యార్థులందరికీ ప్రజ్ఞ పురస్కారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. సమైక్య పాలనలో నిర్లక్ష్యానికి గురైన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకి కేసీఆర్ సర్కారు పెద్దపీట వేస్తుందని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం కుల సంఘాల భవనాలకు నిధుల వరద పారిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు మీస బీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య, ఎలుకపెల్లి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, కురుమ మహిళా సంఘం అధ్యక్షురాలు క్రరె పావని, యువజన సంఘం అధ్యక్షులు క్రరె అనిల్‌కుమార్, బీర్ల ఒగ్గు, కళాకారుల సంఘం అధ్యక్షులు ఒగ్గరి రాజు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మేకల నర్సయ్య, పంచాయతీ సంఘం అధ్యక్షులు కోరేగట్టయ్య, విద్యార్థి సంఘం అధ్యక్షులు శివల్ల అక్షయ్, విద్యా కమిటీ అధ్యక్షులు పోలే శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ ఖేల్‌కి మస్త్

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని, ఉల్లాసాన్ని కల్పిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక వెదిరలోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో వార్షిక ప్రణాళికలో భాగంగా వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ కేల్‌కి మస్త్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. అనంతరం వారు విద్యార్థులతో పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు కలుగుతాయని, పోటీ తత్వాన్ని రెట్టింపు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. నేడు చాలా మంది విద్యార్థులు మానసిక ఉల్లాసాన్ని కోల్పోతున్నారని, తద్వారా విజయాలను సునాయాసంగా సాధించలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు బాధ్యతయుతంగా వారి పిల్లలకు ఇష్టమైన క్రీడా రంగంలో నిపుణులచే శిక్షణ ఇప్పిస్తు వారికి తగిన ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. రోజు కనీసం 2 గంటల పాటు క్రీడలు ఆడాలని చెప్పారు. విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలలు నిర్వహించడం జరిగిందని, విద్యార్థులందరని పలు విభాగాలుగా విభజించి వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సాహం అందించామని, అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో అతిథితుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్, పుట్‌బాల్, నెట్‌బాల్, మ్యూజికల్ చేర్, చెస్, కార్యమ్, టేబుల్ టెన్నిస్, పరుగుపందెం, టెన్నికాయిట్ తదితర క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 1న మహాధర్నాను విజయవంతం చేయండి

- యుఎస్పీసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుల డిమాండ్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ముఖారాంపుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యూఎస్పిసి సమావేశంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు వై.అశోక్‌కుమార్, కే.లక్ష్మారెడ్డి, మాడుగుల రాములు, గోల్కొండ శ్రీధర్, కే.నారాయణరెడ్డి, ఎల్లయ్య, బి.సురేష్, పెంటయ్య పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతరం సామాజిక భద్రతకు ఇబ్బందిగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెన్షన్ విద్రోహ దినానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నాను అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 31తో గత పిఆర్సి గడువు ముగిసినందున వెంటనే పిఆర్సి కమిటీ నియమించి, వెంటనే ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు ప్రమోషన్లలో ఉన్న అడ్డంకులు తొలగించి వెంటనే ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ జిల్లా బాధ్యులు ముల్కల కుమార్, పోరెడ్డి దామోదర్‌రెడ్డి, వై.ఉమారాని, ఎం.రాజయ్య, జవిద్, చంద్ర శేఖర్, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా పౌష్టికహార దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో వేడుకగా నిర్వేహించినటువంటి పౌష్టిక ఆహార దినోత్సవ్ వేడుకులకు ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్ననాటి నుండే పౌష్టిక ఆహారం పట్ల దృష్టి కల్పించాలని, వాటిలో నున్న పోషక గుణాల గురించి వారికి తప్పనిసరిగా తెలియజేయాలని తద్వారా వారి శరీరంలో ఉన్నటువవంటి భాగాలు అని చక్కగా ఉంటాయని, ఏ రోగాన భారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పౌష్టిక ఆహారమే చాలా మంచి ఆహారమని, పౌష్టిక ఆహారం తిందాం రోగన భారిన పడకుండ జాగ్రత్త పడుదామని, పౌష్టిక ఆహారం పలు విజయాలకు మూలమని నినాధాలు చేసి వేడుకలను మరింత రెట్టింపు చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటకాలు ఆశ్చరం అనిపించిందన్నారు. వారం పాటు జరిగే జాతీయ పౌష్టిక ఆహార దినోత్సవాలలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా చాలా మంచి ఆహారం తీసుకొని ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

## 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



**కరీంనగర్ ప్రభాతవార్త** జిల్లాలో అక్టోబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపేయిన్‌లో భాగంగా ఆదివారం రేకుర్తిలోని లయోలా పాఠశాలలో, కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కరీంనగర్ ఆర్డిఓతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బిఎల్ఓలు వారి పోలింగ్ కేంద్రం పరిధిలో 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయయిన వారి వద్దకే వెళ్లి ఫామ్-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలన్నారు. చనిపోయిన ఓటరు గాని ఉన్నట్లయితే వారి మరణ ధృవీకరణ పత్రం లేదా వారు మరణించినట్లుగా ఫామ్-7లో నమోదు చేసి ధృవీకరించి పంపించాలని తెలిపారు. ఒకే ఇంటి నెంబరుపై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే స్వయంగా వెళ్లి పరిశీలించాలని, ఫోటో కరెక్షన్, డబల్ ఎంట్రి, ఇతర పొరపాట్లు లేకుండా సరిచేయాలని తెలిపారు. జాబితాలో మార్పులు, చేర్పులకు మరో అవకాశం లేనందున ఈ క్యాంపేయిన్‌ల ద్వారా పోలింగ్ బూత్ పరిధిలోని అర్హులైన ప్రతి ఓటరు వివరాలు పక్కాగా ఉండేలా చూడాలన్నారు. అనంతరం బిఎల్ఓ కిట్‌లను పరిశీలించి, పోలింగ్ బూత్‌లలో జాబితాను అతికించాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో ఎవరు నిర్లక్ష్యం వహించరాదని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కే.మహేశ్వర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు, తహసిల్దార్‌లు నరేందర్, రాజేష్‌లు, మున్సిపల్ కమీషనర్ వేణుమాధవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి గంగులకు నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక సభ్యుల ఆత్మీయ సన్మానం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లో ఉజ్వల పార్కు సమీపంలో గల నాయీబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహ భవనంలో మంత్రి గంగుల కమలాకర్‌కి తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక, నాయీబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోరకు మంత్రికి వినతిపత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. నాయీబ్రాహ్మణులకు ఎల్లప్పుడూ తెలంగాణ ప్రభుత్వం తగిన విధంగా సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటోందని కరీంనగర్‌లో కూడ నాయీబ్రాహ్మణులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ముందుకు తీసుకురావడం కోసం నా వంతుగా వారికి అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తానని, అదేవిధంగా త్వరలోనే ఈ యొక్క నాయీబ్రాహ్మన విద్యార్థి హాస్టల్ వసతి గృహ నిర్మాణం పూర్తి చేయడం కోసం అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తానని వారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ మద్దతుగా ఉండాలని మంత్రి గంగుల కమలాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ట్రస్ట్ కమిటీ చైర్మన్ సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర సలహాదారులు శ్రీరాముల బాల సురేందర్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గర్శకుర్తి శంకర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, జిల్లా నాయకులు మల్లంకి శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, కొత్వాల అశోక్, గర్శకుర్తి విద్యాసాగర్, కొత్వాల ఆంజనేయులు, బత్తిని ఆనందం తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఆర్‌డివో

**- 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**

**- హుజురాబాద్ ఆర్‌డివో రాజారెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

18 ఏండ్ల వయసు నిండిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని హుజురాబాద్ ఆర్‌డివో రాజారెడ్డి సూచించారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటి పరిధీలోని కొత్తపల్లి, ధర్మారం, జమ్మికుంట మండలంలోని శాయంపేట, నాగంపేట గ్రామాలలో హుజురాబాద్ ఆర్‌డివో రాజారెడ్డి పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే అక్టోబర్ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ఓటు హక్కు నమోదు చేసుకుని వారు వేరే ప్రాంతాలకు మారిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ప్రజాస్వామ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని ఆయన కోరారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు దొర్లితే సవరణలు చేసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రజని రెడ్డి, గిర్దావర్ సంతోష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- పెద్దపల్లిలో విజ్జన్న గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్న యువకులు**

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు సమక్షంలో కాం గ్రెస్ పార్టీలో చేరిన ఓదెల, పోత్కపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఓదెల గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కాసారపు రాజు, చింతల పరుశురాం, పోతుగంటి వెంకటేష్, రెగుల మహేందర్, సూత్రాల మనోహర్, పిట్టల సంజయ్, నాగపురి మారుతి, నాగపురి రోహిత్, బుడిగే హరికృష్ణ, బుర్ర రమేష్, కోటగిరి ప్రశాంత్, పొన్నం రాము, బోగే అంజి, పల్కపాటి అజయ్, రామ్‌నేని అనిల్, ములుకుంట్ల నరేష్, బూర వంశీ, నూతి రమేష్, వడ్లూరి బాలు, శ్రీమంతుల క్రాంతి, ఇందుర్తి రామచంద్రం, తెలంగాణ ఉద్యమకారులు ఎండి. ముస్తాఫ్, అడేపు రాజు, గంగుల నాగరాజు, బిరం తిరుపతి, నంది రవి, గాదం రాకేష్, ఆకుల సది, ఆకుల శివ, రాచర్ల కుమారస్వామి, పిట్టల మధుకర్, బండారి శ్రావణ్, రెడ్డి రాజు, బండారి సతీష్, రెడ్డి సాయి కాంత్, బండారి కుమారస్వామి, రెడ్డి ఓదెలు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట్ల విజయ రమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగోళం అబ్బయ్య గౌడ్, అల్లా సుమన్ రెడ్డి, గోపతి సదయ్య, అంకం రమేష్, వంగ శ్రీనివాస్, సిరిశెట్టి రాహుల్, పడల రాజు, చికట్ల మొండయ్య, రాగిడి రవీందర్ రెడ్డి, రంగు శంకర్ గౌడ్, తీర్థాల వీరయ్య, చింతం స్వామి, నగపూరి రవి, తుమ్మల దామోదర్, భార్గవ వెంకన్న, నీర్ల శ్రీనివాస్, బొంగోని శ్రీనివాస్, మినుగు సంతోష్, గడిగొప్పుల సంతోష్, పిట్టల నర్సింగం, రాకేష్, సునీల్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ గా ఎంపికైన పేదింటి బిడ్డ సౌజన్యను ఘనంగా సత్కరించిన ఎస్ఐ జన్ను ఆరోగ్యం

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కెపల్లి గ్రామానికి చెందిన బోయిని సౌజన్య టిఎస్ ఎస్ఐ (సివిల్) గా ఎంపికైనందుకు సైదాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జన్ను ఆరోగ్యం సౌజన్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబంలో జన్మించిన సౌజన్య చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. తల్లి కూరగాయాలు అమ్ముతూ చదివించింది. కుటుంబ నేపథ్యం దృష్టిలో పెట్టుకుని పట్టుదలతో డిగ్రీ చదువుతునే 2020లో ఏఆర్ కానిస్టేబుల్ గా ఎంపికై విధులు నిర్వహిస్తూ పట్టు వీడకుండా ఎస్ఐ కి ప్రిపేర్ అయ్యి రాజన్న సిరిసిల్ల జోన్ కి ఎంపికైనందుకు గర్వంగా ఉందన్నారు. యువత తనని ఆదర్శంగా తీసుకుని అధైర్య పడకుండా వైఫల్యాలకు కుంగిపోకుండా తమ లక్ష్యాన్ని చేరుకుని ప్రజలకు తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూతురు విద్వాన్ రెడ్డి, సామాజిక సేవకులు గాదెపాక కుమార్ రాజా, గాదెపాక అశోక్, పొడిశెట్టి అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో పోలింగ్ బూత్ లను పరిశీలించిన తహశీల్ధార్ యాకన్న

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ బూత్ లను తహశీల్ధార్ యాకన్న సందర్శించారు. ఆదివారం కొలనూర్ లో ప్రభుత్వ పాఠశాలలో 143, 144, 145, 146 పోలింగ్ స్టేషన్ లను అలాగే గోపరపల్లి గ్రామపంచాయతీ వద్ద 148 పోలింగ్ బూత్ ను అదే విధంగా కనగర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో 150, 151, 152, 153 పోలింగ్ బూత్ లను పరిశీలించి వివిధ గ్రామాలలోని పోలింగ్ బూతుల బిఎల్ఓ లకు కొత్త ఓట్ల నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని వారికి పలు సూచన చేశారు.

# హరిపురంలో రెండు లక్షల జడ్‌పిటిసి నిధులతో బోర్‌వెల్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో జడ్‌పిటిసి గంట రాములు యాదవ్ జడ్‌పి నిధుల నుండి రెండు లక్షల రూపాయలను గ్రామంలోని వాటర్ ప్లాంట్ కోసం కేటాయించడంతో ఆ బోర్ వెల్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎడవెల్లి విజయపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గ్యారవేని నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధికి తోడ్పడిన జడ్‌పిటిసి గంట రాముల యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట రాజయ్య, చింతిరెడ్డి కొండల్ రెడ్డి, తుమ్మల లక్ష్మయ్య, కాసారపు చిన్న ఐలయ్య, గ్యారవేణి సాయిలు, గాజుల శివ శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త

# ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ డిక్లరేషన్ ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేసిన పూదరి రేణుక శివ కుమార్ గౌడ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



చేవెళ్ళ సభలో దళితులు, గిరిజనులను ఆదుకోవడానికి ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్ ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ (ఏఐసిసి) జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున కార్గే శనివారం చేవెళ్ళ సభలో 10 సూత్రాలతో కూడిన ఎస్‌సి డిక్లరేషన్ చేసి వెనుకబడిన కులాలను, వాటి ఉప కులాలను కూడా దృష్టిలో ఉంచుకుని దళితులు, గిరిజనులకు మేలు చేసే విధంగా రూపొందించిన కార్యాచరణకు ఎస్‌సి, ఎస్‌టి, ఉపకులాల తరపున ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున కార్గేకు ఈ రూపకల్పన చేసి అన్ని విధాల దళితులకు, గిరిజనులకు, బడుగు, బలహీన వర్గాలకు అన్నగా, అండగా నిలుస్తూ వస్తున్న జాతీయ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కి తెలంగాణలో ఈ డిక్లరేషన్ తేవడానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు ఎనుమల రేవంత్ రెడ్డికి వారు హార్ధిక హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మల్యాలలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన బైక్ ర్యాలీ

మల్యాల, ప్రభాత వార్త:



ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆదివారం మల్యాల మండల బిజెపి శ్రేణులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగడి బజార్ వద్ద బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే ముత్తుముదు కు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుద్ధాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గుండేటి లావణ్యలు స్వాగతం పలకగా జెండా ఎగరవేసి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, నాయకులు బొట్ల ప్రసాద్, గుండేటి గంగారం, రుత కిషన్, రాజశేఖర్, నిఖిల్, మల్లేష్ యాదవ్, గవాస్కర్, జనగాం రాములు, సందీప్, కుక్కల మధు, శశిధర్ రెడ్డి, చక్రం కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన గడ్డే శ్రీనివాస్, చిలువేరు మమత లు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది సిఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా రెండు రోజుల క్రితం మంజూరు చెక్కులు రాగా ఆదివారం ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి వారికి అందజేశారు.

# సింగరేణిపై కేంద్రం కపట ప్రేమను తిప్పికొట్టండి

**- ఎఐటియుసి పూర్వ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణికి బొగ్గు గనులు దక్కకుండా, సంస్థ విస్తరణకు అడ్డు పడుతూ కేంద్రం కపట ప్రేమనుచూపిస్తుందని రాష్ట్ర ఎఐటియుసి పూర్వ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ అన్నారు. ఆదివారం సింగరేణి కాలరీస్ మహాసభల ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణలో భాగంగా సింగరేణిని కూడా ప్రైవేటీకరించేందుకు కుట్ర చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన ప్రతినిధులకు పిలుపునిచ్చారు. గతంలో దూరదృష్టితో నెహ్రూ దేశ స్వావలంభన కోసం ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేస్తే, ఇప్పుడు మోడీ ప్రభుత్వం మేక్ ఇండియా అనే అందమైన పేరును పెట్టి ప్రభుత్వ పరిశ్రమలను కార్పొరేటర్లకు అమ్మివేస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పుడు కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మిక హక్కుల లేకుండా చేశారని కాంట్రాక్టు కార్మి వ్యవస్థ తీసుకు వచ్చి కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తున్నారని అన్నారు. మరో ముఖ్య అతిథి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల కోసం మొదటి నుంచి పని చేస్తున్న యూనియన్ ఎఐటియు టియుసేనని అన్నారు. తన తండ్రి బొగ్గు గని కార్మికుడిగా ఎఐటియుసి దేలిగేటుగా పని చేశాడని, చిన్న నాటి నుంచి ఎఐటియుసి పోరాటాలు తనకు తెలుసునని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.సీతారామయ్య, నాయకులు మిరియాల రంగయ్య, కె.సారయ్య, కె.రాజకుమార్, డి.శేషయ్యలతోపాటు అన్ని ఏరియాల బ్రాంచి కార్యదర్శులు, నాయకులు మాట్లాడారు. ఎఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసఫ్, బాలరాజు, యూనియన్ అధ్యక్షులు వై.గట్టయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వై.గట్టయ్యకు వైద్య సహాయ నిమిత్తం భూపాలపల్లి బ్రాంచి 70వేలు, ఆర్జీ 2 బ్రాంచి 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసింది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ నాయకులు జవాబుదారితనంతో వ్యవహరించాలి

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ నాయకులు జవాబుదారితనంతో వ్యవహరించాలని రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం స్థానిక అశోక్ నగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన 40, 49వ డివిజన్ల బూత్ లెవల్ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రజాప్రతినిధులు ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌కు మళ్లీ ప్రజలు అండగా నిలవాలని అన్నారు. గులాబి సైనికుల సహకారంతో ఈసారి రామగుండంలో గులాబీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, సాగంటి శంకర్, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, చల్ల



విజయలక్ష్మి, కాంపల్లి సతీష్, పీచర శ్రీనివాస్, కాయిత శ్రీనివాస్, జాహెద్ బేగ్, నాగరాజు, రమేష్, సంతోష్, పైసా శ్రీకాంత్, కాయిత సురేష్, సోహెల్ తదితరులున్నారు.

# బండపల్లి ఉపాధ్యాయుడికి ఉత్తమ అవార్డు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సత్య ప్రవీణ్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 42వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి సత్య ప్రవీణ్ పాల్గొని యూనివర్సిటీ ప్రాముఖ్యతపై నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి పొందారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి హైదరాబాద్‌లో 40 సంవత్సరాల క్రితం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దూరవిద్య కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ దూర విద్య ద్వారా ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించారు. 42 సంవత్సరాల వేడుకల్లో భాగంగా సత్య ప్రవీణ్ ఉపాధ్యాయుడు గడ్డం రాంరెడ్డి బాల్యం, ప్రాథమిక విద్య, స్వగ్రామం బండపల్లిపై వ్యాస రచన పోటీల్లో పాల్గొని రాంరెడ్డిపై వ్యాసం రాశారు. సత్య ప్రవీణ్ రాసిన వ్యాసం పుస్తకంలో కూడా రూపొందించారు. వ్యాస రచన పోటీల్లో ఉమ్మడి జిల్లాలో మొదటి బహుమతి పొందడంతో ఉపాధ్యాయుడు సత్య ప్రవీణ్‌ను ప్రస్తుత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సీతారామారావు, యూనివర్సిటీ డైరెక్టర్ గంట చక్రపాణి అభినందించి, ప్రశంసా పత్రాన్ని అందించారు. బండపల్లి గ్రామానికి చెందిన ప్రొఫెసర్ రాంరెడ్డి స్థాపించిన ఓపెన్ యూనివర్సిటీలో పాఠశాల ఉపాధ్యాయుడు ఉత్తమ పురస్కారం అందుకోవడంతో ఉపాధ్యాయుడు సత్య ప్రవీణ్‌ను బండపల్లి గ్రామ ప్రజలు అభినందించారు.

# టీ పాయింట్‌ను ప్రారంభించిన మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఐబిసి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విఎస్ టీ పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివరం జరిగింది. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మనాలీ దంపతులు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. టీ పాయింట్ నిర్వహకుడు హరీష్‌కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కుందనపల్లి గ్రామ అధ్యక్షుడు జక్కుల నారాయణ, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీమోద్దీన్, నాయకులు శేఖర్, సాయి, నమల



శ్రీనివాస్, మేకల స్వామి, దస్తగిరి, రావిగేళ్ల నరేష్, కాసు శ్రావణ్ తదితరులున్నారు.

# బిఎంఎస్ కృషి ఫలితంగానే హెల్త్ హిస్టరీని డిజిటలైజేషన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఎంఎస్ కృషి ఫలితంగానే కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించేందుకు హెల్త్ హిస్టరీని డిజిటలైజేషన్ చేసేందుకు సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందని అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు, కార్మిక కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం కోసం సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కారంచేయాలని ఎసిఎంఒకు ఈ మే 19న, సింగరేణి వ్యాప్తంగా జిఎంలకు మే 24న, డైరెక్టర్ పాకు జూన్ 18న, ఆగస్టు 17న క్యాంప్ కార్యాలయాలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అని, దీంతో స్పం దించి ఈ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని తెలి పారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి యాజ మాన్యంకు కృత జ్ఞతలు తెలిపారు.




# నిరుపేద పద్మశాలి ఆడ్డబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని తిలక్ నగర్‌లో నివాసముంటున్న పద్మశాలి నిరుపేద ఆడబిడ్డ ఒల్లాల జ్యోతి అనే యువతి వివాహానికి యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం స్పందించి సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి కులబాంధవుల తరుపున 18వేల రూపాయలు జమా చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమ శ్రీనివాస్ రెండు చీరలు, మహిళా సేవా సంఘం అధ్యక్షురాలు విజయ్ చంద్రశేఖర్ పుస్తె మట్టెలు, పెండ్లి చీరలు ఆ యువతికి అందించారు. కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, పసునూటి సాంబశివ రావు, దుబ్బ కుమారస్వామి, దామెర శెట్టి మహేష్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ వ్యవహారాల సలహదారుగా ప్రభుత్వం నియమించడంతో చందుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో రమేష్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి, శాలువాతో సన్మానించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే రమేష్ బాబుకు ఉన్నత పదవీ కేటాయించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, నాయకులు మరాటి మల్లిక్, యాచమనేని శ్రీనివాస రావు, బైరగోని రమేష్, కొండ లక్ష్మణ్, మల్యాల గంగ నర్సయ్య, సంటి బాబు రావు, మాదాసు ప్రసాద్, శత్రువు లాల్, షరీలాల్, చంద్ర నాయక్, మహేష్, బాపు, రవి తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌కు తొలి మహిళా మేయర్ రాజీనామా

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీకి రామగుండం కార్పొరేషన్ తొలి మహిళా మేయర్‌గా పని చేసిన చిట్టూరి (జాలి) రాజమణి రాజీనామా చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యేతో పార్టీలో పొసగకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిసింది. జాలి రాజమణి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 20వేల మందికి తన మార్క్ అడ్మినిస్ట్రేషన్ ఉంది. అయితే ఆమె ఏ పార్టీలో చేరనున్నారోనేది ఇంకా స్పష్టం చేయలేదు. కానీ బిజెపిలో చేరేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి.

# దళితుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ఎస్సి ఎస్టి డిక్లరేషన్

**- నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను ఆర్థికంగా అభివృద్ధి చెందించాలనే లక్ష్యంతో ఎస్సి ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే ఎస్‌సి ఎస్టీ డిక్లరేషన్‌నను చేవెళ్లే బహిరంగ సభలోప్రకటించడంతో అయన హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాబిషేకం చేసి పూలమాలలు వేసి సంబరాలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన వర్గాల పక్షాపాతిగా కాంగ్రెస్ పార్టీ మరోసారి తన మార్కును వేసుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో దళితులకు ఇండ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని వ్యవసాయం కోసం దళిత గిరిజన కుటుంబాలకు పట్టాలను పంపిణి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇస్తే అంబేద్కర్ అభయహస్తం క్రింద ప్రతి దళిత గిరిజన కుటుంబాలకు 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇండ్ల నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, పోడు భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్‌అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మాజీ మార్కెట్ చైర్మెన్ పురం రాజేశం, ఎస్‌సి సెల్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, జిలాల బిసి సెల్‌ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, నాయకులు కడారి శంకర్, మావురపు రాములు, కొత్తూరి మహేష్, పెద్ది రాజేందర్,గొల్లె సంపత్, నిజానపురం చందు, సంబోజి సునిల్, కునమల్ల రాజశేఖర్, మారం శ్రీనివాస్, వీర్ల స్వామి, మామిడి శ్రావణ్, సింగసాని ఒదయ్య, ఈర్ల కుమార్, తాండ్ర వేణుగోపాల్, పెద్ది శ్రీనివాస్, బత్తిని తిరుపతి, బండారి రాజేష్, తదితరులు పాల్గోన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

రామడుగు ప్రభాతవార్త:

త్వరలో జరగనున్న సర్వత్రిక ఎన్నికల్లో బారీ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం మండలంలోని కొక్కెరకుంట, వన్నారం గ్రామములో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి సత్యం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెల్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలు మద్దతు తెల్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని, ఐదువందల రూపా యలకే సిలెండర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం క్రింద ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ పక్క ఇళ్ల పథకం కింద ఇల్లు లేని ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు అందజేస్తామని ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ కుటుంబానికి పథకం అందిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ ఎస్టీల అసైన్డ్‌భూములను తిరిగి అసైన్లీకే అన్ని హక్కులతో పునరుద్దరణ చేస్తామని అన్నారు. మహిలలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణంతోపాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లిస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, కొల రమేష్, జవ్వాజి హరీష్, పంజాల శ్రీనివాస్, ఓం ప్రకాష్, కట్ల శంకర్, రంగు గోపాల్, లక్ష్మణ్, శ్యామ్‌సుందర్, అజయ్, మహేష్, వంశీ, శ్రీనివాస్, భరత్, పులి అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అప్పగించిన జూలపల్లి పోలీస్ శాఖ

ఎలిగేడు,ప్రభాతవార్త :



తొంటి రాజేశం అనే చీమలపేట గ్రామస్థుడు తన యొక్క మొబైల్ ఫోన్‌ను జూలపల్లి నుండి చీమలపేటకు వెళ్లే మార్గంలో ఎక్కడో పడవేసుకుని అట్టి విషయాన్ని జూలపల్లి పిఎస్ లో ఫిర్యాదు చేయగా పోలీసువారు సిఈఐఆర్ పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి ఆదివారం బాధితునికి అందజేయనైనది.పోయిన తన 15,000 రూపాయల విలువగల సెల్ఫోన్ను గుర్తించి అప్పగించినందుకు బాధితుడు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫక్షన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది.

# సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నికయ్యింది. ఆదివారం యూనియన్ మహాసభలు ముగిసాయి. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కూనంనేని సాంబశివ రావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.సీతారామయ్య, కె.రాజ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా 150 బమంది కౌన్సెల్ సభ్యులను, 50 మంది కార్యవర్గాన్ని, 22 మంది ఆఫీసర్ బేరర్లను కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని పలువురు నాయకులు సన్మానించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్ ఎన్నిక కావడంపట్ల సిపిఐ రామగుండం నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ కలిసి పూలబొకే అందజేసి, శుబాకాంక్షలు తెలిపారు.

# జాన్సన్ నాయక్‌ను సన్మానించిన నాయకులు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థిగా భుక్యా జాన్సన్ నాయక్‌కి పార్టీ టికెట్ ఇచ్చిన సందర్భంగా ఖానాపూర్ మండలంలోని పలువురు యువకులు తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామికి మొక్కులు తీర్చుకుని ఖానాపూర్‌కి రావడం జరిగింది. ఆదివారం రోజున యువకులు తిరుపతి ప్రసాదాన్ని జాన్సన్ నాయక్‌కి అందించి శాలువతో సన్మానించారు. జాన్సన్ నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని యువకులు హామీనిచ్చారు. జాన్సన్ నాయక్ స్పందిస్తూ ప్రతీ నాయకున్ని, కార్యకర్తను గుండెల్లో పెట్టుకు చూసుకుంటామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఇందులో మాజీ ఉప సర్పంచ్ కొడిమెల వీరేష్, వెంకటేష్, శేఖర్, గంగన్న, రమేష్, శ్రీను, రాజేశ్వర్, గంగారాం, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



# నవోదయ దరఖాస్తు గడువు పెంపు

**-ప్రిన్సిపాల్ మంగతాయరు**

చొప్పదండి ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు గడువును మరోసారి పొడగించినట్లు నవోదయ ప్రిన్సిపాల్ పి. మంగతయారు తెలిపారు. ఈ మేరకు ఈనెల 31వ తేదిలోగా విద్యార్థులు ఆన్‌లైన్ తమ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని, ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నవోదయ ప్రవేశ పరీక్ష రాయించడానికి విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. వివరాలకు 9490395216, 9966759402, 9030426686 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# రక్తదానం చేసిన గుణశేఖర్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక యువకుడు ఒక యువతికి అత్యవసర పరిస్థితులలో రక్త దానం చేసి మానవత్వాన్ని చాటు కున్నారు. ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన ఐశ్వర్య అనే యువతికి గుండె వాల్స్ బ్లాక్ కావడంతో అత్యవసర పరిస్థి తులలోరక్తం అవసరం ఉండగా చొప్పదండి పట్టణానికి చెందిన ఉడుత గుణశేఖర్ స్పందించి ప్రతిమ హస్పిటల్ కు వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆ యువకుడిని చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినవారు అవుతామని అన్నారు. నేటి యువత స్పందించి స్వచ్ఛందంగా ముందుకురావాలని కోరారు.

# శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో శ్రావణ్ సందడి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద శ్రావణమాస బోనలు నిర్వమించారు. ప్రతి సంవత్సరం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద శ్రావణమాసంలో పంటలు అధికంగా పండాలని,పిల్లాపాపలు చల్లగా ఉండాలని గ్రామ ప్రజలు శ్రావణ బోనాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో లాలపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దోమ తెరలు,టార్చ్‌లైట్లను వినియోగించుకోవాలి

... కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు

... కోలాంగూడలో 25 నిరుపేద కుటుంబాలకు

దోమ తెరలు, టార్చ్‌లైట్ల అందజేత

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*

పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు చేయూతనందించారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని కోలాంగూడ గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని 25 నిరుపేద కుటుంబాలకు కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, రూరల్ ఎస్ సోనియా దోమ తెరలు, టార్చ్‌లైట్లను అంద జేశారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ డీఎస్పి కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మారుమూల గ్రామమైన కోలాంగూడ గ్రామంలోని 25 కుటుంబాలకు దోమ తెరలు, టార్చ్‌లైట్లు అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు అందించిన దోమ తెరలు, టార్చ్‌లైట్లను వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమకు తెలియజేయాలని అన్నారు.



పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్థులు గుడుంబా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోసిని సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సమతా సొసైటి ఆధ్వర్యంలో నీట్ ర్యాంకర్లకు ఆత్మీయ సన్మానం

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*

సమతాసొసైటి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో నీట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాల్లో ఉపాధ్యాయులు రౌతు శుభాకర్ కిరణ్ బీబి దంపతుల కుమార్తె రౌతు హిమని, ల్యాబ్ టెక్నిషియన్ డోంగ్రి మల్లయ్య నిర్మల దంపతుల కుమారుడు డోంగ్రి నేహిత్, డిగ్రీ కళాశాల లెక్చరర్ ముంజం రాజేశ్వర్ సరోజ దంపతుల కుమారుడు నీల్ ఆర్మన్‌లు ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్‌లో వివిధ కళాశాలల్లో సీటు సాధించిన సందర్భంగా వారికి ఆత్మయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సమతా సొసైటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతమైన వైద్య వృత్తిలో స్థిరపడి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సొసెటి అధ్యక్షులు దుర్గం మోహన్, ప్రధాన కార్యదర్శి డోంగ్రి సంతోష్, సభ్యులు



దుర్గం జనార్ధన్, తిరుపతి, విస్తారు, గజానన్, జయదేవ్ అబ్రహం, రాంచందర్, భగవాన్, దేవాజి, రవికుమార్, సదాశివ్, కేశవ్, కౌన్సిలర్ డోంగ్రి సునిల్, మహిళా సభ్యులు సుమిత్ర బాయి, సంధ్య, సుజాత, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో మహాబైక్ ర్యాలీ

*కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహాబైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మహా రాష్ట్రలోని చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందియా పాల్గొని ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ పట్టణంలోని సర్‌సిల్క్ చౌరస్తా నుండి మార్కెట్ ఏరియా అంబేద్కర్ చౌరస్తా ప్రధాన వీదుల గుండా బయల్దేరి పెట్రోల్ పంప్ మీదుగా భారతీయ జనతా పార్టీ ఆఫీసు వరకు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందీయా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సిర్పూర్ నియోజకవర్గంలో స్థాపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేష్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలి

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*



డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం ఆసిఫాబాదన మండలంలోని చిరకుంట గ్రామంలో డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌కు సంబంధించిన గోడ ప్రతులను నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై జరిగే ప్రమాదాల నుండి అత్యవర సేవలు పొందడానికి డాడీస్ రోడ్డ వాహన యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. డీడీస్ రోడ్ డెకల్ వెహికల్ సేఫ్టి క్యూ ఆర్ కేవలం 599 జీవితకాలం వాలిడిటి పొందవచ్చన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే యాప్ స్కాన్‌చ ఏస్తే కుటుంబ సభ్యులకు సమాచారం వెళ్లిపోతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ సంస్థ ఆసిఫాబాద్ నిర్వాహకులు మడావి సతీష్, డిస్టిబ్యూటర్స్ లక్ష్మణ్, నగేష్, వెంకటేష్, కాంతారావు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎంపీపీ భూమి పూజ

**జైనూర్ , ప్రభాతవార్త :** మండలంలోని మారుమూల గ్రామీణ పల్లెలో మౌలిక సదుపాయాల కల్పనకు ఆదివారం ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్ వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. మండలంలోని జెండగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని లెండిజాల గ్రామలంఓ 3 లక్షల రూపాయల వ్యక్తంతో వంటషెడ్ నిర్మాణంతో పాటు రాయి సెంటర్ భవనం మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెడెం లక్ష్మి నహరి , గ్రామ పటేల్ మెస్రం బాదిరావు, దేవారి మెస్రం పాలక్‌రావు, మెస్రం అంబాజిరావు, మెస్రం తానాజీ, అడ విశ్వంబర్, తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ బూతులను పరిశీలించిన ఆర్డీఓ

*సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలోని పోలింగన బూత్‌లను ఆదివారం రోజున ఆర్డీఓ రాజేశ్వర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూతుల వారిగా ఓటర్ లిస్టులో ఓటర్ల నమోదును బీఎల్ఓ ద్వారా సరిచేయాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ లలిత, ఆర్ఐలు ముబిన్ హైమత్, జుగాడి రావు, బిఎల్‌ఓలు వార్డ్ సభ్యులు ఇఫాత్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం వెళ్లే మార్గంలో శ్రావన్‌కుమార్ అనే వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను ఈనెల 7న పొగొట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా డిటెక్ట్ చేసి ఆదివారం ఈస్‌గాం పోలీస్ స్టేషన్‌లో సదరు వ్యక్తికి ఎస్ఐ రమన్‌కుమార్ సెల్‌పోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసినట్లుయితే మొబైల్ ట్రాక్ అవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేయుటకు పోయిన మొబైల్‌లో ఉన్న సిబ్ నంబర్‌తో కొత్త సిమ్ తీసుకొని మరియు ఆ మొబైల్ యొక్క ఐఎంఈఐ నంబర్ తీసుకొని దగ్గరలో ఉన్న మీసేవాకు వెళ్లి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు. మొబైల్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కబనర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు.

# కూలిన ఇల్లు... తప్పిన ప్రమాదం

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*



ఆసిఫాబాద్ పట్టణంలోని కంటాకాలనీ ఎడ్ల పుల్లమ్మకు చెందిన ఇల్లు ఆదివారం ఒక్కసారిగా కుప్పకూలిఓయి నేలమట్టం అయింది. ఇంట్లో నివాసం ఉంటున్న పుల్లమ్మ ఆమె మనుమరావు హారికలు ఇంటి బయట పనులు చేస్తుండగా ఒక్కసారిగా పెంకుటిల్లు కూలి నెలమట్టమైంది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఒక వేళ వీరిద్దరూ ఇంట్లో ఉంటే ప్రాణ నష్టం సంభవించేంది. ఇల్లు పూర్తిగా నెలమట్టం కావడంతో ఇంట్లోని గృహపకరణాలు నిత్యవసర సరుకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. నిరుపేదలైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి మాజీ వార్డు సభ్యులు దూడల అశోక్ నిత్యవసరాల సరుకుల కోసం వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కోసం పోటాపోటీ దరఖాస్తులు

జమ్మికుంట, ప్రభాత వార్త:









హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటాపోటీగా దరఖాస్తులు చేసుకున్నారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, జమ్మికుంట పట్టణానికి చెందిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి తనయుడు ముద్దసాని కశ్యప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సాయిని రవి, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, ఇల్లందకుంట మండ లంలోని మల్యాల గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి, మానకొండూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్యాట రమేష్, కమలాపూర్ కి చెందిన ఓబిసి రాష్ట్ర కో ఆర్డినేటర్ రవీందర్, రిటైర్డ్ సిఐ దాసరి భూమయ్య, సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఒంటెల లింగారెడ్డి, హుజురాబాద్ మండలం కనుకల గిద్దె గ్రామానికి చెందిన జాలి కమలాకర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఏ పార్టీలో లేని పోటి కాంగ్రెస్ పార్టీలో నెలకొనడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిందే మరి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ పొందిన అభ్యర్థి అధికార పార్టీకి నుండి టిఆర్ఎస్ పార్టీ తరపున పోటి చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డి ని బిజెపి పార్టీ తరపున పోటిలో ఉన్న మాజీ మంత్రి బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్ ఈటల రాజేందర్ ను ఏ విధంగా తట్టుకుంటారో అని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మంథని వార్త



## ఆర్టీసీ విలీనంపై ఏపీ అనుభవాల బుక్‌లెట్ విడుదల

మంథని - ప్రభాతవార్త



టిఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనుభవాలను ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతిపాదనలతో తయారు చేసిన బుక్‌లెట్‌ను ఆదివారం సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు బస్టాండ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు 2013వేతన సవరణకు సంబంధించిన బాండ్ ఏరియర్స్ 2017-21 సంవత్సరాలకు సంబంధించిన పేస్కేల్స్ విలీనానికి ముందే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులకు లభిస్తున్న వైద్య సౌకర్యాన్ని విలీనం తరువాత కూడ కొనసాగించాలని ఆయన కోరారు. ఆర్టీసీ కార్మికులకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. పనిపరిస్థితులను మెరుగు పర్చి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పనిగంటలు కల్పించాలన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నూతన బస్‌లను కొనుగోలుచేసి నడిపించాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ఆస్థులు దురాక్రమ కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రంలో సిఐటియు నాయకులు ఆర్ల సందీప్, మంథని లింగయ్య, ఇరుగురాల ప్రసాద్, మాడిశెట్టి శ్యాంసుందర్,ఎస్‌డబ్ల్యూఎస్ డిపో అధ్యక్షుడు పల్లెర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో జరిగే ఆత్మగౌరవ సదస్సుకు తరలిన ఉద్యమకారులు

ఓదెల, ప్రభాత వార్త:




పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఆదివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సుకు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్ళారు. జై తెలంగాణ.... తెలంగాణ అమరవీరులకు జోహార్.... అంటూ నినాదాలు చేస్తూ ఓదెల మండలం నుండి అలాగే జిల్లా కేంద్రం నుంచి రైలు మార్గంతో పాటు పలు వాహనాలలో బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని, రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని, ఎన్నడు వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న తమను కనీసం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో రాష్ట్రం కోసం పోరాటం చేసిన తమ లాంటి ఉద్యమకారులు మళ్ళీ సమావేశాలు ఏర్పాటు చేసుకుని మళ్ళీ తమ కోసం ఉద్యమం చేయాల్సిన పరిస్థితి రావడం చాలా బాధకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చాలా మంది పేద, మధ్య తరగతి ఉద్యమకారులు ఉన్నారని, రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేశామని, చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా సిఎం కేసీఆర్ తమను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, తెలంగాణ ఉద్యమకారుల సిరివెరి సుధాకర్, నూనె రాజేశం, నారాయణ రెడ్డి, దబ్బెట చంద్రకళ, బండ నిఖిల్, బింగి రాజు, గోగుల రాజిరెడ్డి, గట్టయ్య, అక్కపాక లక్ష్మి, ఈశ్వరక్క, జంగం కొమురయ్య, శ్రీనివాస్ రెడ్డి, అమ్ముల మల్లయ్య, పెంచాలా మల్లన్న, రాజిరెడ్డి, తానిపర్తి బుచ్చారావు, కాలువల తిరుపతి, రవీందర్, రవి, కుమార్, తిరుపతి, రాజు, రాజకొమురయ్య, సదయ్య, కేశవ రెడ్డి, పెండం చేరాలు, రాజయ్య తదితరులు బయలుదేరి వెళ్ళారు.

# ఖానాపూర్‌లో బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

ఖానాపూర్, ప్రభాతవార్త :



ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలు ఆదివారం రోజున తిలకించారు. ప్రధాని నరేంద్రమోడీ 104వ మన్‌కీ బాత్ కార్యక్రమం ఆదివారం కొనసాడం జరిగింది. ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని సీఎంరావు ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహారాష్ట్ర ఎమ్మెల్యే తుషార్ రాథోడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు హరినాయక్ ఆజ్మీర పాల్గొన్నారు. అనంతరం మండల సమావేశం నిర్వహించారు. హరి నాయక్ ఆజ్మీర మాట్లాడుతూ పార్టీలో వర్గాలు సృష్టించకుండా ప్రతీ ఒక్కరూ బీజేప కార్యకర్తలు పనిచేయాలని ఎవరికి అవకాశం వచ్చిన నేను కార్యకర్తలా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, కడెం మండల అధ్యక్షులు ధర్మాజీ కిష్టయ్య, జన్నారం మండల అధ్యక్షులు గోలిచంద్, పెంబి మండల అధ్యక్షులు తులాల సదాశివ్, పెంబి జడ్పిటిసి జానకీ రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు వివిధ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌పై అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం ఆసిఫాబాదన మండలంలోని చిరకుంట గ్రామంలో డాడీస్ రోడ్డు వాహన సురక్షిత యాప్‌కు సంబంధించిన గోడ ప్రతులను నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై జరిగే ప్రమాదాల నుండి అత్యవర సేవలు పొందడానికి డాడీస్ రోడ్డ వాహన యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. డీడీస్ రోడ్ డెకల్ వెహికల్ సేఫ్టి క్యూ ఆర్ కేవలం 599 జీవితకాలం వాలిడిటి పొందవచ్చన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే యాప్ స్కాన్‌చ ఏస్తే కుటుంబ సభ్యులకు సమాచారం వెళ్లిపోతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ సంస్థ ఆసిఫాబాద్ నిర్వాహకులు మడావి సతీష్, డిస్టిబ్యూటర్స్ లక్ష్మణ్, నగేష్, వెంకటేష్, కాంతారావు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్లమెంటరీ ఇంచార్జి, ఏఐసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ ప్రకాష్ రాథోడ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని షేక్ సాహెబ్ పేట్ కాలనీకి చెందిన సోహయిల్ ఆధ్వర్యంలో 150 మంది ముస్లిం మైనార్టీ యువకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. నిర్మల్ పట్టణంలో హజ్‌హౌజ్, షాదీఖానా, కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని చెప్పిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముస్లింలను తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. ముస్లిం లందరూ సత్తాచాటి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపు

ధర్మపురి వార్త

# విదేశాలకు వెళ్ళే ప్రతి పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**- సిఎం కేసీఆర్ హయంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి**

**-రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్**

శంకరపట్నం, ప్రభాత వార్త:



విదేశాలకు వెళ్ళే పేద పిల్లలకు ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని యువ గర్జన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం లక్ష్మి ప్రసన్న గోల్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి గంట మహిపాల్ ఆధ్వర్యంలో యువగర్జన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక కరెంటు ఉత్పత్తి కేంద్రాలను పెంచుకున్నామని ప్రజలకు సరిపడా కరెంటు ఉత్పత్తిని అందిస్తుమన్నారు. గత ప్రభుత్వాలలో రైతులు అర్ధరాత్రి పంట పొలాలకు వెళ్ళేంధుకు నానా ఇబ్బందులు పడ్డారని టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటల కరెంటు ఉత్పత్తిని చేస్తున్నా మన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అనేక సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తుం దన్నారు. కొంత మంది యువకులు పుట్టుకతో వృద్ధులు, పేర్లకి, షికార్లకు పుకార్లకు అన్న శ్రీ శ్రీ, పోయిన సారి బిజెపి మోడీ ఏం చేస్తాడో అని పుకార్లు షికార్లు చేసినాయ్, చంద్రయాన్ - 3 చంద్రుని పై విజయవంతంగా అడుగు పెడితే నేరుగా శాస్త్రవేత్తల వద్దకు అక్కడి సిఎం ని అక్కడి అధ్యక్షుడు ని గాని తీసుకెళ్లలేదు అని అన్నారు. చంద్రయాన్ 3 సక్సెస్ లో ఓ టివిలో ఓ వైపు చంద్రయాన్ ఓ వైపు మోడీ ఫోటో వేసుకుని ప్రచారం చేసుకుంటున్నాడని అన్నారు. 33 జిల్లాల్లో ఐదు వందల పడకల ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని రాష్ట్రంలో పదివేల మంది వైద్యులను ఉత్తత్తి చేస్తున్నామన్నారు. నిన్ననే ఆరువేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. కంటిపాప కను గుడ్డును కాపాడు కున్నట్లు ఓటర్ ను కాపాడుకోవాలని ఎమ్మెల్యే సూచిం చారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ మూడోసారి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి నన్ను ఆశీర్వదించారు. శంకరపట్నం యువత ఇంత పెద్ద ఎత్తున నన్ను ఆశీర్వదించినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు. కేసీఆర్ కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమం చేపట్టినప్పుడు వెంట ఉన్నది యువతే తెలంగాణలో మూడు పంటలకు నీళ్ళు అందించిన ప్రభుత్వం బిఆర్ఎస్ అని అన్నారు. సంక్షేమ పథకాలతో ఇంటింటికి తీసుకెళ్ళే ప్రచారం చేసే బాధ్యత యువతదే అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఉమ్మెత్తల సరోజన, మాజీ జడ్పిటిసి ప్రొద్దుటూరు సంజీవ రెడ్డి, వైస్ ఎంపిపి పులికోట రమేష్, సర్పంచులు ఫోరం మండల అధ్యక్షులు పల్లె సంజీవ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల తిరుపతి రెడ్డి, దేవాలయ చైర్మన్ సాగి మలాల్ రావు, సీనియర్ నాయకులు చౌడమల్ల వీరస్వామి, దొంగల రాములు, కీసర సంపత్, బుద్ధార్తి సంపత్, దొంగల సతీష్, మొలుగూరి శ్రీనివాస్, మండల యూత్ ప్రెసిడెంట్ ఆలీం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉమ్మెత్తల సతీష్ రెడ్డి, శ్యాం రావు, పార్టీ నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలీంగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

జన్నారం, ప్రభాతవార్త

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలీంగ్ కేంద్రాలను శనివారం రోజు ఊట్నూర్ ఆర్డీవో జీవకర్ మండల తహసీల్దార్ వనజా రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త దరఖాస్తులను బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆమోదించాలన్నారు. బీఎల్వోలు రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలని, ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ భానుచందర్ ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన లయన్స్ క్లబ్

జన్నారం, ప్రభాతవార్త




జన్నారం మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన గడ్డం రాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నరని తెలిసి ఆయనకు 11వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని లయన్స్ క్లబ్ జన్నారం వారు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి వెలగందుల సురేష్, క్లబ్ సభ్యులు జక్కు భూమేష్, విజయ్ కుమార్, సుధీర్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి కార్మెల్ హైస్కూల్ 1998/99 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు వాళ్ళ పదోతరగతి ముగించుకొని 25సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకను వారు చదివిన కార్మెల్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి విద్యార్థిని, విద్యార్థులు హాజరై ఈ అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. వారే కాకుండా వారికి విద్యాబుద్దులు నేర్పిన దాదాపు 25 మంది టీచర్స్ కూడా ఈ కార్యక్రమానికి హాజరైనారు విద్యార్థిని, విద్యార్థులు వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు చదివిన స్కూలుకు 40 కుర్చీలను బహుమతిగా ఇవ్వడం జరిగింది.

## నిరుపేద మహిళ ప్రసవం కొరకు ఆర్థిక సహాయం

**-దుర్గం పోషం చారిటబుల్ ద్వారా ట్రస్ట్ ద్వారా చేయూత**

**-5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ చైర్మన్ దుర్గం రాజేష్, వైస్ చైర్మన్ దుర్గం సుమలత**

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణానికి చెందిన సెగ్యం జ్యోత్స్న నిరుపేద మహిళా కరీంనగర్లో డెలివరీ ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం కోరగా మానవత్వంతో వెంటనే స్పందించిన దుర్గం పోషం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం రాజేష్, వైస్ చైర్మన్ దుర్గం సుమలత 5వేల రూపాయల ఆర్థిక సమాయం అందించారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దుచేసేందుకు కృషిచేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు చేసేందుకు కృషిచేయాలని కోరుతూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సీపీఎస్ విధానం రద్దు చేసీ ఓపీఎస్ విధానాన్ని అమలు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయం తీసుకునే విధంగా కృషిచేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు వారు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి అమలయ్యే విధంగా తన వంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక శ్రావన్, ముదిమడుగుల తిరుపతి, రాంశెట్టి శంకర్, గాజుల శ్యాంసుందర్, పూర్ణచందర్,కందుకూరి అనిల్‌కుమార్, పడాల పుష్పలత, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో మహాబైక్ ర్యాలీ

కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహాబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మహారాష్ట్రలోని చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందియా పాల్గొని ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ పట్టణంలోని సర్‌సిల్క్ చౌరస్తా నుండి మార్కెట్ ఏరియా అంబేద్కర్ చౌరస్తా ప్రధాన వీదుల గుండా బయల్దేరి పెట్రోల్ పంప్ మీదుగా భారతీయ జనతా పార్టీ ఆఫీసు వరకు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిమూర్ ఎమ్మెల్యే బండి బావు బందీయా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సిర్పూర్ నియోజక వర్గంలో స్థాపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేష్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మూడవ నమూనా టెట్ పరీక్షకు విశేష స్పందన వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ముందుగా టెట్ నమూనా పరీక్ష పత్రాలను ట్రస్ట్ నిర్వాహకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనేరుచారిబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెట్ నమూనా పరీక్షలు త్వరలో ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్షకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కొలువులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనేరుచారిటబుల్ ట్రస్టు సభ్యులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

**-సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసే పలువురు పార్టీలో చేరుతున్నారని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బెజ్జూర్ మండలంలోని నాగంపేట, కన్నెపల్లి గ్రామాలకు చెందిన బీజేపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీ కండులు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసిఆర్ పాలన అన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలకు ఎళ్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, ధర్ని రాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండంలో గులాబీ జెండా రెపరెపలాడటమే లక్ష్యం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- అభివృద్ధి ప్రదాతను హ్యాట్రిక్ సిఎంగా గెలిపించాలి: ఎమ్మెల్యే, ఎంపీ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో గులాబీ జెండా రెపరెపలాడమే లక్ష్యంగా పని చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం గోదావరిఖనిలోని మార్కండేయకాలనీలో గల లక్ష్మిపంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, కేంద్రంలని బిజెపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం వెనుకబడిందని అన్నారు. వారి పాలనలో రైతులు, ప్రజలు బతకలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. నేడు కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తుండటంతో ప్రతి ఇంటిలో, ప్రతి ముఖంలో ఆనందం వెల్లి విరుస్తుందని అన్నారు. రాష్ట్రమంతటా పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. వారతస్వ ఉద్యోగాల అమలుతో సింగరేణి కార్మిక కుటుంబాల్లో కూడా సంతోషం తాండివిస్తుందని అన్నారు. నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, కెసిఆర్‌ను



హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేసే విధంగా ప్రతి ప్రజాప్రతినిధి, కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, జడ్పిటిసి ఆముల నారాయణ, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు తోడేటి శంకర్ గౌడ్, మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, జెవి రాజు, జాహిద్ పాషా, అంతర్గాం, పాలకుర్తి మండల అధ్యక్షులు తిరుపతి నాయక్, ఇంజపురి నవీన్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, కుమ్మరి శ్రీనివాస్, సాగంటి శంకర్, దాతు శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, జనగామ కవిత సరోజిని, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన ఈశా గ్రామోత్సవం జిల్లాస్థాయి క్రీడలు

**- బహుమతులు అందజేసిన డీఈవో జనార్ధన్‌రావు, నటి గంగవ్వ**




**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 27 :** ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈశా గ్రామోత్సవం జిల్లా స్థాయి క్రీడలు మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన క్రీడాపోటీలు ఆదివారం ముగిశాయి. ఈ క్రీడా పోటీల్లో జిల్లానుండి 8మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈశా గ్రామోత్సవ క్రీడలో మహిళలకు త్రోబాల్, పురుషులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను డీఈవో జనార్ధన్‌రావు, యూట్యూబ్ స్టార్ గంగవ్వ టీం పాల్గొని బహుమతులు అందజేశారు. త్రోబాల్ క్రీడలో రామడుగు మండల రుద్రారం ప్రథమ స్థానం, శంకరపట్నం ద్వితీయ స్థానం, మానకొండూర్ తృతీయస్థానాలను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, స్థానిక పాఠశాల పీఈటి కట్ట సంతోష్, పాఠశాల క్రీడాసమాఖ్య జిల్లా కార్యదర్శి పోతన శ్రీనివాస్, ఆర్ నరసయ్య, వీరుపారాణి, ఎన్.కృష్ణవేణి, ఎన్.శ్యామలదేవిరామానందకీర్త, బన్సీలాల్, ఈశాఫౌండేషన్ వాలంటీర్లు గూడూరు మమత, జక్కని శ్రావణ్, జన్నవరం దినేష్, కనపర్తి సాయితేజ, నాగరాజు, మధు, విథున్‌చక్రవర్తి, వేల్పుల ఉదయ్, అరుణ్, ప్రతిభ, లక్ష్మి, వాగేశ్వరి కాలేజీ ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జీ3, ఓసీపీ2 లో ఉద్రిక్తత

**- రాత్రికి రాత్రే గ్రామదేవతలను మాయం చేసిన వైనం**

**- ఓసీపీ2 ఎదుట లద్నాపూర్ గ్రామస్తుల నిరసన**

**- భారీగా పోలీస్ బందోబస్తు**



**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా పరిదిలోని ఓసీపీ2 ఘని వద్ద ఆదివారం తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఓసీపీ2 విస్తరణలో బాగంగా సర్వస్వం కోల్పోయిన లద్నాపూర్ గ్రామస్తులకు సింగరేణి యాజమాన్యం వారి మనోభావాలు దెబ్బ తీసేలా చేసింది. అర్ధరాత్రి సింగరేణి అధికారులు, సిబ్బందితో కలిసి గుట్టు చప్పుడు కాకుండా లద్నాపూర్ లోని గ్రామదేవతలను మాయం చేశారు. దీంతో లద్నాపూర్ గ్రామస్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతినే పని చేశారు. మరోసారి వారి ఉగ్రరూపాన్ని చూసారు. మండలంలోని లద్నాపూర్ గ్రామస్తులు ఇలవేల్పుగా పూజించే పోచమ్మ దేవతలను సింగరేణి అధికారులు మరియు ఎస్ అండ్ పీసీ సిబ్బంది తో కలిసి రాత్రికి రాత్రే పూజలను నిర్వహించి గుడిలోని దేవతలను కనుమరుగు చేశారు. ఉదయం గ్రామస్తులు గుడికి వెళ్ళి పరిశీలించగా గుడిలోని పోచమ్మ దేవతలు మాయం కావడంతో ఒక్కసారికి ఉలిక్కి పడ్డారు. దేవతల విగ్రహాల మాయంపై ఆరా తీసిన గ్రామస్తులు సింగరేణి చేసిన పనే అని గుర్తించారు. దేవతలు లేరనే విషయాన్ని జీర్ణించుకోలేని గ్రామస్తులు పెద్దఎత్తున ఆలయం వద్దకు చేరుకున్నారు. సింగరేణి అధికారులకు వ్యతిరేకంగా చెవులు పెకటిలిల్లేల నినాదాలు చేసారు. ఓసీపీ2 గని ఎదుట మహిళలు, వృద్ధులు, ప్రజలు సైన్యంగా మారారు. ఓసీపీ2 కమాన్ దగ్గర నిరసన చేపట్టారు. తమకు సమాచారం ఇవ్వకుండా పోచమ్మలను ఎలా తరలింపు చేపడతారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రదాన ద్వారం ఎదుట బైటాయింపు చేశారు. గ్రామదేవతల తరలింపుపై సింగరేణి అధికారులు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాదాపు ఆరు గంటలపాటు



నిరసనలు కొనసాగించారు. ఎంతసేపయిన సింగరేణి అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఓసీపీ2 మ్యాన్‌వే, ఆఫీసర్ల కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు చేరుకున్నారు. తమ ఇలవేల్పు అయిన పోచమ్మను మాయం చేస్తారా అంటూ నోటీసు బోర్డుతో పాటు పూల కుండీలను ద్వంసం చేసారు. మరో ప్రక్క ప్రాజెక్టు క్వారీలో జరిగే పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న మంథని, ముత్తారం, రామగిరి, వన్‌టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. గోదావరిఖని సీఐ ప్రసాద్‌రావు నిర్వాసితులను సముదాయించే ప్రయత్నం చేశారు. సింగరేణి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొనడంతో వెనుదిరిగారు. గ్రామానికి ఆచారంగా కొలుచుకునే పోచమ్మ తల్లి విగ్రహాలను తిరిగి ఆలయంలోనే పునఃప్రతిష్టాపన చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. లద్నాపూర్ నిర్వాసితులకు కాంగ్రెస్, బిఆరెస్, బీజేపి పార్టీల నాయకులు మద్దతుగా నిలిచారు.

**సింగరేణి అధికారులకు శాఖపరమైన చర్యలు చేపట్టాలి.. ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



లద్నాపూర్ నిర్వాసిత గ్రామస్తులు ఇలవేల్పుగా కొలుచుకునే పోచమ్మ దేవతలను ముందస్తు సమాచారం లేకుండా సింగరేణి అధికారుల తలపెట్టిన దుశ్చర్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహాలను మాయం చేసిన సింగరేణి అధికారులపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని సింగరేణి ఉన్నత అధికారులను డిమాండ్ చేవారు. గ్రామంలో పోచమ్మ ఆలయాన్ని పునః ప్రతిష్టాపన కార్యక్రమానికి సింగరేణి తక్షణం ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గ్రామస్తుల మనోభావాలను గాయపరచడం సింగరేణి అధికారులకు తగదని హితవు పలికారు. ఇలాంటి కార్యక్రమాలను పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు.

# నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం రూ.12 కోట్లు మంజూరు

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పలు అభివృద్ధి పనుల కోసం రూ.12 కోట్లు నిధులు మంజూరైనట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ధర్మపురి, గొల్లపల్లి, బుగ్గారం, పెగడపల్లి, వెల్గటూర్ మండలాల్లో 278 అభివృద్ధి పనుల కోసం ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరైనట్లు ఇట్టి నిధులతో సిసిరోడ్లు, కుల సంఘ భవనాలు, ఒపెన్ జిమ్‌లు, మహిళా సంఘ భవనాలు, తదితర అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**- అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి - పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామంలో 5 లక్షలతో ఎస్టీ సంఘ భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేసి, గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కళ్లకు కనబడుతుందని, కొందరు నాయకులు కళ్లు ఉండి అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని విభజన హామీలు తుంగలో తొక్కి తెలంగాణకు రావాల్సిన గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా కేంద్రం కుట్ర చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో విద్యపై ప్రత్యేక శ్రద్ధతో సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని, రాష్ట్ర ఏర్పాటుకు ముందు 91 గిరిజన గురుకులాలు ఉంటే నేడు మరొక 92 ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 183 గురుకులాల ఏర్పాటు చేయడం జరిగిందని, గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్, మద్యం దుకాణాల్లో 5 శాతం రిజర్వేషన్, గిరిజన తాండాలను గ్రామ పంచాయతీగా మార్చినామని, కరెంటు కోతలు లేవని, మోతె గ్రామంలో 58 మంది దివ్యాంగులకు 4 వేల ఫెన్షన్, మానిఫెస్టోలో లేని అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్, రాష్ట్రంలో 44 లక్షల మంది రైతులకు భీమా సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి పక్ష నాయకులు సకుటుంబ సర్వే దండగ అన్నారని అన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ నేడు ఆంధ్ర, కర్ణాటకలో బియ్యం కొరత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్, మాజీ ఎఎంసి మాజీ చైర్మన్ దామోదర్ రావు, సర్పంచ్ స్వప్న రాజేశ్వరరెడ్డి, ఎంపిటిసి రాజశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్, నరేంధర్‌రావు, ఎంపిడివో శైలజరాణి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ శంకర్, మండల యూత్ అధ్యక్షులు శేఖర్, మండల ఉప అధ్యక్షులు గంగాధర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్తయ్య, చంద్రమౌళి, గంగమల్లు, ఎరుకుల సంఘం అధ్యక్షులు శ్రీరామ్ రాజయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరాం భగవంతం, ఎస్టీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని'కల' నినాదం కాదు, ఆచరణలో పెట్టండి

**- ఏఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొనగానే ప్రభుత్వానికి సామాజిక వర్గాల వారిగా ప్రేమ మొదలైందని, ఆయా కులాల వారిని అక్కున చేర్చుకునేందుకు కొత్త ఎత్తులు వేస్తూ వేస్తూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఏఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి విమర్శించారు. ఎన్నికల సమీపంచగానే వైశ్య, రెడ్డి కార్పొరేషన్‌లను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం వెనక ఓటు బ్యాంకు రాజకీయాలు కనిపిస్తున్నాయి తప్ప రాష్ట్ర నిబద్ధత, చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. మిగతా సామాజిక వర్గాల కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి వైశ్య, రెడ్డి కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని కార్పొరేషన్‌లకు రూ.2,500 కోట్ల చొప్పున నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తక్షణం కార్పొరేషన్లను ఏర్పాటు చేయడంతో పాటు, నిధులను కేటాయించనట్లయితే ఏఐఎఫ్‌బి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.